# ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 292 విశాఖపట్నం | సోమవారం 19 జూన్2023 | 8 పేజీలు | వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్టీ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.


# జగన్ చేతిలో ఎమ్మెల్యేల జాతకాలు..




అమరావతి, : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై ఈ నెల 21వ తేదీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వర్క్‌షాప్ నిర్వహించబో తున్నారు. సుమారు 3 నెలల సుదీర్ఘ సమయం తర్వాత నిర్వహిస్తున్న వర్క్‌షాపులో సీఎం జగన్ పలు కీలకమైన అంశాలను చర్చించబోతు న్నారు. ఇప్పటికే గడిచిన మూడు నెలలకు సంబంధించి మంత్రులు, ఎమ్మెల్యేలు, నియో జకవర్గ ఇన్‌చార్జ్‌ల పనితీరుపై అందిన సమగ్ర నివేదికలను సీఎం జగన్ పరిశీలిస్తున్నారు. మార్చి చివరి వారంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం వర్క్‌షాప్‌లో ఎంత మంది ఎమ్మెల్యేలు గ్రాఫ్ పెంచుకున్నారో..ఎంత మంది ప్రజాధరణకు దూరంగా ఉన్నారో సీఎం జగన్ సమీక్షలో భాగంగా వారి పేర్లను వెల్లడించారు. వచ్చే సమావేశంలోపు వారంతా తమ గ్రాఫ్‌ను పెంచుకోవాలని, అప్పటికీ మార్పు రాకపోతే ఇక మార్పులు తప్పవన్న సంకేతాలను సీఎం జగన్ గత వర్క్‌షాపులోనే స్పష్టంగా చెప్పారు.దీంతో ఈ నెల 21వ తేదీన జరిగే వర్క్‌షాప్‌లో సీఎం జగన్ వెనుకబడిన మంత్రులు, ఎమ్మెల్యేలపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అన్న ఉత్కంఠ వైసీపీ నేతల్లో కనిపిస్తోంది. గత రెండు రోజుల క్రితమే రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాలకు సంబంధించిన సమగ్ర సర్వే నివేదికలు సీఎం చేతికి చేరాయి. వాటిని ఆయన పరిశీలిస్తున్నారు. సమావేశంలోపు నివేదికలను సమగ్రంగా పరిశీలించి ఆయన ఓ నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది. గత ఏడాది మే 11వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారు.

(మిగతా 2లో..)

# జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలలో

# తెలుగు విద్యార్థుల ప్రభంజనం

## జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు 2023

## తెలంగాణ విద్యార్థికి ఫస్ట్ ర్యాంక్

## టాప్ 10లో 6 మంది తెలుగు విద్యార్థులు

## జూన్ 19 నుంచి జోసా కౌన్సెలింగ్



ఢిల్లీ: : ఐఐటీల్లో ప్రవేశం కోసం నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ 2023 ఫలితాలు విడుదలయ్యాయి. ఐఐటీ గువాహటి జూన్ 4న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. తాజాగా విడుదలైన ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. ఆదివారం వెల్లడైన ఫలితాల్లో టాప్-10లో ఆరుగురు స్థానాలను తెలుగు విద్యార్థులే దక్కించుకున్నారు. నాగర్‌కర్నూల్‌కు చెందిన వావిలాల చిద్విలాస్ రెడ్డి ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. 360 మార్కులకు గానూ అతడికి 341 మార్కులు వచ్చాయి. గత ఏడాది జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో వచ్చిన హయ్యెస్ట్ స్కోరు 314 మార్కులే కావడం గమనార్హం. ఐఐటీ హైదరాబాద్ జోన్‌కే చెందిన రమేశ్ సూర్య తేజ రెండో ర్యాంక్ సాధించాడు. ఐటీ రూర్కీ జోన్‌కు చెందిన రిషి కర్లా, రాఘవ్ గోయల్ మూడు, నాలుగు స్థానాల్లో నిలిచారు. అడ్డగడ వెంకట శివరామ్, ప్రభవ్ ఖండేల్వాల్ (ఢిల్లీ), బిక్కిన అభినవ్ చౌదరి, మలై కేడియా, నాగిరెడ్డి, బాలాజీ రెడ్డి, యక్కంటి పని వెంకట మనీంధర్ రెడ్డి టాప్-10లో చోటు దక్కించుకున్నారు. అమ్మాయిల్లో టాపర్‌గా హైదరాబాద్ జోన్‌కు చెందిన నయకంటి నాగ భవ్య శ్రీ నిలిచారు. 298 మార్కులు సాధించిన ఆమెకు 56వ ర్యాంక్ వచ్చింది.దేశంలో ఏడు ఐఐటీ జోన్లు ఉండగా.. టాప్-500 ర్యాంకుల్లో ఐఐటీ హైదరాబాద్ నుంచి 174, ఢిల్లీ - 120, బాంబే-100, రూర్కీ-46, ఖరగ్‌పూర్-37, కాన్పూర్-16, గువహటి-4 చొప్పున వచ్చాయి. టాప్-100లో 40 మంది, టాప్-200లో 75 మంది, టాప్-300లో 121 మంది, టాప్-400లో 149 మంది ఐఐటీ హైదరాబాద్ జోన్‌కు చెందిన విద్యార్థులే కావడం విశేషం. ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష కోసం 1,88,833 మంది దరఖాస్తు చేసుకోగా.. 1,79,623 మంది రెండు పేపర్లకూ హాజరయ్యారు.వీరిలో 43,773 మంది క్వాలిఫై అయ్యారు. అర్హత సాధించిన వారిలో 36 వేల మంది అబ్బాయిలు కాగా 7509 మంది అమ్మాయిలు ఉన్నారు. క్వాలిఫై అయిన వారిలో ఎక్కువ మంది హైదరాబాద్ జోన్‌కు చెందిన వారే కావడం గమనార్హం. హైదరాబాద్ జోన్ నుంచి 10,432 మంది జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అర్హత సాధించగా.. ఐఐటీ ఢిల్లీ జోన్ నుంచి 9290 మంది అర్హత సాధించారు. ఐఐటీ బాంబే జోన్ నుంచి 7957 మంది క్వాలిఫై అయ్యారు.



## మణిపూర్ మండుతుంటే నోరు మెదపని మోదీ : మల్లికార్జున్ ఖర్గే

న్యూఢిల్లీ : సరిహద్దు రాష్ట్రం మణిపూర్ అల్లర్లతో మండిపోతుంటే ప్రధాని నరేంద్ర మోదీ తన మన్ కీ బాత్‌లో మణిపూర్ ప్రస్తావన తీసుకురావడం లేదని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. మణిపూర్ ఘర్షణలతో అనిశ్చితి, కల్లోల వాతావరణం నెలకొంటే మోదీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం సరిహద్దు రాష్ట్రాన్ని అలక్ష్యం చేస్తోందని ఆరోపించారు.

(మిగతా 3లో..)

# రౌడీలు, గూండాలు, డెకాయిట్లు అధికారం చెలాయిస్తున్నారు.. వారాహి యాత్రలో పవన్?



సర్పవరం: క్రిమినల్స్‌గా ఉండి రాజకీయాల్లోకి వచ్చి ప్రజలను శాసిస్తున్నారని, అట్లాంటి వారిని ఏరిపారేయాలన్నారు జనసేనాని పవన్ కల్యాణ్. ఆదివారం రాత్రి వారాహి యాత్రలో భాగంగా ఆయన కాకినాడలోని సర్పవరం జంక్షన వద్ద ప్రసంగించారు పవన్?. కోన్?కిస్కాగాళ్లను తను కేర్? చేయనని, అధికారం ఉందన్న అహంకారంతో లోకల్? ఎమ్మెల్యే ఇష్టమున్నట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ ఒకతను తన కారు డ్రైవర్?ని మర్డర్? చేసి, బాధిత కుటుంబానికి పార్సల్? చేశాడని, మరో ఎమ్మెల్యే భూ కబ్జాలు, ల్యాండ్? సెటిల్?మెంట్లతో పాటు డెకాయిట్?గా మారరని ఆరోపించారు. రౌడీయిజం, దోపిడీ వంటి క్రిమినల్స్?కి తాను ఎదురుతిరుగుతానన్నారు. తనకు జనవాణిలో ఎమ్మెల్యే ద్వారంపూడిపై పలు ఆరోపణలు వచ్చాయన్నారు. తాను ఆంధ్రాలోనే ఉంటా.. ప్రజలకు ఏ సమస్య వచ్చినా చెప్పుకోవచ్చని భరోసా ఇచ్చారు. తనను తిడితే కోపం రాదని తన కార్యకర్తలను ఒక్క మాట అన్నా తట్టుకోలేనన్నారు పవన్?.. కాకినాడ ఎమ్మెల్యేకు మహా తిమ్మిరి ఉందని, అహంకారం ఎక్కువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వచ్చే ఎన్నికల్లో నిరక్షరాస్యులకు ఓటేయకండి..

## రాజస్థానీలకు కేజ్రీవాల్ పిలుపు



ఢిల్లీ: ప్రస్తుతంలో కేంద్ర ప్రభుత్వాన్ని నిరక్షరాస్యులు నడుపుతున్నారని ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫేక్ డిగ్రీలతో వచ్చే వారిని ఎన్నుకోవద్దని పరోక్షంగా ప్రధాని నరేంద్రమోదీపై విమర్శలు గుప్పించారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాజస్థాన్‌లోని శ్రీగగా నగర్ జిల్లాలో జరిగిన సభలో మాట్లాడుతూ తాను పిల్లాడిగా ఉన్నప్పుడు భారత్ 20 ఏండ్లలో అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతుందని రాజకీయ నేతలు చెబుతుంటే విన్నానన్నారు. కానీ తర్వాత ప్రధాని నరేంద్రమోదీ.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశం భారత్ అవుతుందని చెప్పడమూ విన్నానని చెప్పారు.మీ మాటలు మేం ఎలా విశ్వసించాలి. వారు (కేంద్రం) అబద్దాలే చెబుతారు. వారికేం తెలియదు. ఈనాడు కేంద్రంలో నిరక్షరాస్యులు పాలన సాగిస్తున్నారు అని కేజ్రీవాల్ తెలిపారు. ఒకవేళ కేంద్రంలో పాలన సాగిస్తున్నవారు అక్షరాస్యులైతే నోట్ల రద్దు, వివాదాస్పద వ్యవసాయ చట్టాలు తీసుకు రారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అక్షరాస్యులకు ఓటేయండి. ఫేక్ డిగ్రీలతో వస్తున్న నిరక్షరాస్యులకు ఓటేయకండి అని పిలుపునిచ్చారు కేజ్రీవాల్. తాను అక్షరాస్యుడినని, ఇంజినీర్‌ని, ఐఆర్‌ఎస్ ఆఫీసర్‌గా పని చేసినందు- వల్లే కేంద్రంలో అధికారంలో బీజేపీ భయపడుతున్నట్లుందని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. వచ్చే పదేండ్లలోనే ప్రపంచంలోనే అగ్రదేశంగా భారత్‌ను నిలిపేందుకు తన వద్ద ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ పాలనతో రాజస్థాన్, దేశం పూర్తిగా లూటీ అయ్యాయని అన్నారు.

# పీఎస్‌యూల్లో 2 లక్షల ఉద్యోగాల కోత..

## కేంద్రంపై రాహుల్ గాంధీ ధ్వజం



ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)ల్లో ఉద్యోగం సంపాదించాలని ప్రతి యువకుడు కలలు కనేవాడని, కానీ తమకు అశ్రితులుగా ఉన్న కొద్ది మంది పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లక్షల మంది యువత ఆశలు అణచేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఇప్పటివరకు ప్రభుత్వ రంగ సంస్థల్లో (పీఎస్‌యూ) రెండు లక్షల మందికి పైగా ఉద్యోగాలు తగ్గిపోయాయని ఆదివారం ట్వీట్ చేశారు.'పీఎస్‌యూలను దేశానికి గర్వకారణం అనియువత భావించే వారు. ప్రతి యువకుడు వాటిల్లో ఉద్యోగం పొందాలని కల కనే వాడు. కానీ ఈనాడు యువతకు ఉద్యోగాల కల్పన ప్రభుత్వ ప్రాధాన్యాలు కాదు' అని ట్విట్టర్ వేదికగా ధ్వజమెత్తారు రాహుల్ గాంధీ.




## మన కోర్టులలో మనువాదం!

ఈ దేశపు న్యాయస్థానాలను నడిపించే చోదక శక్తి తానే అని చాటింపు వేస్తున్నట్టుగా రాజస్థాన్ హైకోర్టు ఆవరణలో మనువు విగ్రహం నేటికీ ఉన్నది. సమాజంలోని మెజారిటీ వర్గాలను, స్త్రీలను బానిసలుగా భావించిన మనువుకు ఆధునిక వ్యవస్థలో స్థానం లేదని.. ఆ విగ్రహాన్ని తొలగించాలంటూ బహుజన వర్గాల వారు, ప్రజాస్వామిక వాదులు, మహిళా సంఘాలూ ఉద్యమాలు చేసినా పాలకులు పట్టించుకోవడం లేదు. మనువు విగ్రహం బయట తిష్ట వేసుకోవడంతో పాటు.. మను భావజాలం న్యాయస్థానాలలోనూ నిండుకొని ఉన్నదని నేటికి ఎన్నో మార్లు నిరూపితమైంది. తాజాగా ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్య న్యాయ స్థానమైన అలహాబాద్ హైకోర్టు సైతం మనుస్మృతిని నిలబెట్టే దిశలో ఒక ఉత్తర్వును విడుదల చేసింది. పెళ్లి పేరుతో మోసగించి, మానభంగం చేసిన ఒక వ్యక్తిపై బాధిత మహిళ ఫిర్యాదు చేయగా..పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. సదరు కేసు హైకోర్టుకు చేరగా...అమ్మాయి 'మాంగలిక్' (మంగళ (కుజ) దోషం ఉన్నది) కాబట్టి..పెళ్లి చేసుకోవడం కుదరదంటూ ఆ నిందితుడు ఉల్టా దబాయించాడు. ఆ నిందితుడి వాదనలను పరిగణనలోకి తీసుకున్న అలహాబాద్ హైకోర్టు...నిందితుడు, బాధితురాలి జాతకాలను అలహాబాద్ జ్యోతిష్య విద్యాలయం ప్రొఫెసర్‌కు పంపించాలని జ్యోతిష్య ప్రొఫెసర్ తేల్చిన విషయాల ఆధారంగా నిర్ణయం వెలువరిస్తామని ఉత్తర్వులు జారీచేసింది. మే 23న ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. బాధితురాలిని లైంగికంగా లోబరుచుకున్నప్పుడు అడ్డురాని కుజదోషము పెళ్లి ప్రస్తావన వచ్చినప్పుడు మాత్రం ఎలా అడ్డు వచ్చిందనే కనీస ప్రశ్న గౌరవ న్యాయమూర్తులకు తోచలేదు!అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వుల వార్త పేపర్లలో ప్రముఖంగా రావడంతో.. సామాన్య ప్రజలతో పాటు న్యాయ నిపుణులూ విస్తుపోయారు. జాతకాల ఆధారంగా న్యాయస్థానాలు నిర్ణయం తీసుకోవడమేమిటని సందేహం వెలిబుచ్చారు. చివరికి సుమోటోగా రంగ ప్రవేశం చేసిన సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్.. సదరు హైకోర్టు ఉత్తర్వులను రద్దు చేస్తూ.. జాతకాలతో సంబంధం లేకుండా హైకోర్టు నిర్ణయం తీసుకోవాలంటూ జూన్ 3న ఆదేశాలిచ్చింది. గమ్మత్తైన విషయం ఏమిటంటే.. సుప్రీంకోర్టు ముందు హాజరైన బాధితురాలి లాయర్ సైతం.. జ్యోతిష్య ప్రొఫెసరు తేల్చిన దానికి తామూ కట్టబడి ఉంటామని.. సదరు ఉత్తర్వుల పట్ల తమకు అభ్యంతరమేదీ లేదనీ తెలిపారు. అమ్మాయి ఒకవేళ 'మాంగలిక్'గా తేలిన పక్షంలో.. వివాహం జరిగే అవకాశమే లేదని ఆయన సైతం వాదించేవాడు. అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వులో ఎలాంటి అసమంజసత్వం లేదని.. ఇరువైపుల వారూ అందుకు సమ్మతించారని సదరు లాయర్ సుప్రీంకోర్టుకు తెలిపారు. జ్యోతిష్యం కూడా సైన్స్‌లో ఒక భాగమే.. నేడు యూనివర్సిటీలు సైతం జ్యోతిష్యంలో డిగ్రీల ప్రధానం చేస్తున్నవి అనే విలువైన అంశాన్ని (?) సైతం ఆ లాయరు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. సుప్రీంకోర్టు వారు కూడా "ఆ అంశం లోకి మేము వెళ్లడం లేదు, జ్యోతిష్యమూ సైన్సేనని మేమూ ఒప్పుకుంటాము. అయితే, సదరు ఉత్తర్వులు మాత్రం అసంబద్ధమైనవి" అంటూ తీర్పునిచ్చారు.మన న్యాయస్థానాల నుండి వెలువడే తీర్పులలో మనువు ముద్ర ఎన్నో మార్లు నిరూపితమైంది. 40 సంవత్సరాల క్రితం సంచలనం సృష్టించిన భన్వారీదేవి సామూహిక మానభంగం కేసు తీర్పులో సైతం గౌరవ న్యాయమూర్తులు మనువు మార్గానే నడిచారు. దళితురాలైన భన్వారీదేవి.. రాజస్థాన్ ప్రభుత్వం నిర్వహిస్తున్న మహిళా అభివృద్ధి కార్యక్రమంలో సాథిన్‌గా పనిచేసేది. ఆమె విధులు నిర్వహిస్తున్న భటేరీ గ్రామంలో ఒక తొమ్మిది నెలల పసికందుకు పెళ్లి చేయాలని ఊరిపెద్దలు ప్రయత్నించినపుడు.. ఆ దారుణానికి మౌనసాక్షిగా నిలబడలేని భన్వారీదేవి, పోలీసులకు ఫిర్యాదు చేసి ఆ పెళ్ళిని అడ్డుకున్నది. తమ దురహంకారంపై దెబ్బ పడటంతో.. గ్రామ పెద్దలు సహించలేకపోయారు. అందులోనూ ఒక దళితురాలు తమని ఎదిరించడాన్ని పెద్దకులపు గుజ్జర్లు జీర్ణించుకోలేకపోయారు. మన దేశంలో నిమ్నవర్గాల స్త్రీలపై ప్రతీకారం తీర్చుకోవడానికి ఉన్నది ఒకటే తోవ. దాని ప్రకారమే వారు 22 సెప్టెంబర్ 1992న ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. 1995 నవంబర్ 15 జైపూర్ జిల్లా సెషన్స్ జడ్జి తీర్పునిస్తూ.. భన్వారీదేవిపై మానభంగమే జరగలేదని తేల్చేశారు. గౌరవనీయ న్యాయమూర్తి అందుకు గమ్మత్తైన కారణాలు చూపారు. తమ కుల పవిత్రతకు ప్రాధాన్యతనిచ్చే పెద్దకులపు వ్యక్తులు దళితురాలిపై అత్యాచారం చేయలేరని ఆయన తేల్చేశాడు. వైద్యపరీక్షలో నిందితుల వీర్య అవశేషాలు బాధితురాలి శరీరంపై లభించినా.. న్యాయమూర్తి ఆ సాక్ష్యానికి విలువ లేదన్నాడు. ఒక వ్యక్తి తన మేనల్లుడి సమక్షంలో సామూహిక అత్యాచారంలో పాల్గొనలేడు. గ్రామ పెద్ద మానభంగం చేయలేడు. వేరువేరు కులాలకు చెందినవారు సామూహిక మానభంగంలో కలిసి పాల్గొనలేరు.. అనే కారణాలను సైతం న్యాయమూర్తి జోడించాడు. రాష్ట్రంలో బిజెపి ఎమ్మెల్యే కన్నయ్యలాల్ మీనా, రాష్ట్ర రాజధాని జైపూర్‌లో నిందితుల విడుదలను స్వాగతిస్తూ పెద్ద ర్యాలీ నిర్వహించాడు. బిజెపి మహిళా విభాగం సైతం భన్వారీదేవినే నిందిస్తూ ప్రచారం చేపట్టింది. మహిళా సంఘాలు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టడంతో.. తప్పనిసరి పరిస్థితులలో.. రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు అప్పీలు చేసింది. సదరు అప్పీలు నేటికీ రాజస్థాన్ హైకోర్టు విచారణలో వున్నది. బాధితురాలు భన్వారీదేవికి న్యాయం ఇంకా అందని ద్రాక్షగానే మిగిలి ఉన్నది.మన న్యాయాధిపతుల్లో కొందరికి మనుస్మృతి పట్ల విపరీతమైన గౌరవం ఉందన్న సంగతి బహిర్గతమే. నేడు ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా వ్యవహరిస్తున్న అబ్దుల్ నజీర్.. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్నప్పుడు.. మనువు, కౌటిల్యుడి బోధనలను నేటి భారత న్యాయ వ్యవస్థ అనుసరించాలని, పాశ్చాత్య దేశాల నుండి స్వీకరించిన న్యాయ వ్యవస్థ మనకు పనికిరాదని ఉద్బోధించారు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి ప్రతిభా సింగ్.. గత సంవత్సరం ఆగస్టులో ఢిల్లీలో జరిగిన ఫిక్కీ సమావేశంలో ప్రసంగిస్తూ.. మనుస్మృతితో సహా భారతీయ స్మృతులన్నీ మహిళలకు గొప్ప గౌరవాన్ని ఆపాదించాయంటూ పొగిడేశారు. 'స్త్రీలు ఎదుర్కొంటున్న అవాంతరాలు' అనే అంశంపై ప్రసంగించిన ఆమె.. భారతదేశంలోని స్త్రీలు మిగతా దేశాల స్త్రీల కంటే అదృష్టవంతులని, మనువు స్త్రీలకు ఉన్నత స్థానాన్ని ఇచ్చాడని పేర్కొన్నారు. 'న స్త్రీ స్వాతంత్ర్యమర్హతి' అని ఘోషించిన మనువు పట్ల ఆమె మనోగతమది. భారత రాజ్యాంగం ప్రవచించిన సమానత్వ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న గ్రంథాలను గౌరవ న్యాయమూర్తి పొగడడం పట్ల మహిళా సంఘాలు ఆందోళన వ్యక్తపరిచాయి. మొన్నటి సుప్రీంకోర్టు నిర్ణయం తర్వాత నెలకొన్న పరిస్థితి ఏమిటంటే.. 'కుజ దోష ప్రమాదం' తాత్కాలికంగా వెనక్కు నెట్టి వేయబడినా.. 'జ్యోతిష్య శాస్త్ర ప్రమాదం' మాత్రం ఇంకా పొంచి ఉన్నది. ప్రజల్లో హేతుబద్ధ ఆలోచనా ధోరణిని పెంపొందించే దిశలో ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాలని నిర్దేశిస్తున్న రాజ్యాంగం లోని ఆర్టికల్ 51ఏ పై నీలి నీడలు ఆవరించి ఉన్నాయి. సామాజిక ప్రగతికి ఆటంకంగా నిలిచిన మనువాదం అంతరిం చాలని..రాజ్యాంగం దృఢతరం కావాలని.. ఆకాంక్షించే వారందరికీ ఆందోళన కలిగించే అంశాలివి.

**ఆర్. రాజేశమ్**

## బాపట్లలో పార్స్ ఆధ్వర్యంలో...

# ఏడు కులాల నాయకులతో సమావేశం








బాపట్ల (ప్రజాపాలన ప్రతినిధి):బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ఏర్పాటైన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి బాపట్లలో ఏడు కులాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసింది. స్థానిక పద్మశాలి సేవా సంఘం యాదవపాలెం నందు పార్స్ రాష్ట్ర క్రీడల విభాగం అధ్యక్షులు డాక్టర్ కాగిత వరప్రసాద్ అధ్యక్షతన ప్రధానంగా ఏడు రకాల కుల నాయకులతో జరిగిన సమావేశంలో బీసీ నాయకుడు, ప్రజా సేవకుడు, యువ నాయకుడు ఉప్పాల మురళి గౌడ్ ని బాపట్ల పార్లమెంటు పార్స్ అధ్యక్షులుగా ప్రకటించి,నియామక పత్రాన్ని తిరుపతి పార్స్ బాధ్యులు, నేషనల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రెసిడెంట్ ఆల్మన్ రాజు ,పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు,అధికార ప్రతినిధి నమ్మి అప్పారావు చేతుల మీదుగా ఉప్పాల మురళి గౌడ్ కి నియామక పత్రాన్ని అందజేశారు.పార్స్ సమావేశంలో ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి ,జై అంబేద్కర్ జై పూలే, జై సావిత్రిబాయి పూలే నినాదాలతో వారిని ఘనంగా స్మరించుకున్నారు.ప్రధానంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి సంతకాల సేకరణ బ్రోచర్లను ఉప్పాల మురళి గౌడ్ పేరుతో ఉన్న కరపత్రమును నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటిక శివ భాగ్యరావు ఆవిష్కరించి ,బీసీ సీఎం ప్రధాన ఉద్దేశంతో ఏడు రకాల కులాల నాయకులతో కమిటీలను ఏర్పాటు చేసుకొని క్షేత్రస్థాయిలో కమిటీలను పట్టిష్టపరచుకొని ,బహుజనుల ఛానల్, పత్రిక అయిన స్నేహ,మాస్టర్ కి టీవీ,ప్రజా పాలన దినపత్రికల ద్వారా విస్తృతమైన ప్రచారం కల్పించి బహుజన రాజ్యాధికార సాధన దిశగా జరుగుతున్నటువంటి కృషిని డాక్టర్ రావు వివరించారు .నేషనల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రెసిడెంట్ అల్మన్మాన్ రాజు మాట్లాడుతూ అత్యధిక జనాభా కలిగిన బీసీ సోదరులు సమైక్యంగా కృషిచేసి శివ భాగ్యారావు చేస్తున్న బీసీ సీఎం సాధనకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు.పార్స్ అధికార ప్రతినిధి అప్పారావు మాట్లాడుతూ బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలు అభ్యుదయవాదులతో కమిటీలు ఏర్పాటు చేసుకొని అందరి సహకారంతో రాజ్యాధికార సాధన కొరకు కృషి జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా యువ నాయకుడు పుప్పాల మురళి గౌడ్ కి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులుగా నియామక పత్రము పొంది బాపట్ల అసెంబ్లీ పరిధిలోబీసీలకు నాయకులతో అదేవిధంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ అభ్యుదయ వాదులతో సత్సంబంధాలు ఉన్నాయని బాపట్ల పట్టణంలో మహనీయుల విగ్రహాల ఏర్పాటులో అందరి సహకారంతో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ క్లబ్ అధ్యక్షులు కాగిత సుందరదాసు, బాపట్ల కంటెంట్ ఓనర్ గురజాల శ్రీనివాసరావు, పొన్నూరు కంటెంట్ ఓనర్ అమిరి శెట్టి రమాదేవి,పార్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ కటికల రవికుమార్, చేజర్ల సతీష్, మేధా గొర్ల శ్రీనివాసరావు, బాపట్ల సోమయ్య, దేవరపల్లి చెంచు బాబు, పుప్పాల నాగరాజు, మొక్కలు గడ్డ నాగబాబు, పులివర్తి శ్రీను, కర్పూరపు వాసు, ఏకశిరి నరసింహారావు, కే లాజరు, శ్రీనివాసరావు, కటికల మోషే,కందుల సాంబశివరావు, ముప్పాళ్ళ వీరాస్వామి, వీరమల్లు చెన్నారావు, మాతంగి ఏసు పాదం, బెల్లంకొండ రామ్మూర్తి,పార్స్ స్టేట్ రిటైర్డు అధ్యాపకుల అధ్యక్షులు దాసరి శ్యామ్ లివింగన్,పార్స్ ఎ.పి. స్టేట్ టీచర్సు వర్కింగ్ ప్రెసిడెంట్ కాగిత సుందరదాస్,పార్స్ పార్లమెంటు రిటైర్డు టీచర్సు అధ్యక్షులు బురదగుంట రత్నరాజు,పార్స్ రజక సంఘాల రాష్ట్ర కార్యదర్శి చేజర్ల సతీష్,సూరగాని రాజశేఖర్ గౌడ్,దాని నాగేశ్వరరావు,షేక్ తాజుద్దీన్,చిరంజీవి నరసింహారావు,పఠాన్ రాజేష్,ప్రత్తిపాటి శ్రీనివాసరావు,గొర్ల శ్రీనివాసరావు,చల్లా వెంకటేశ్వర్లు,గండికోట రాంబాబు,బాపట్ల సోమయ్య,నందలూరి శ్రావణ్ కుమార్,చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్,డా. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.








# జగన్ చేతిలో ఎమ్మెల్యేల జాతకాలు..

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలను నెలలో కనీసం 16 నుంచి 21 రోజులు ప్రజల్లోనే ఉండాలని సూచించారు. ఆ దిశగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు ఉపయోగించుకుని ప్రజలకు మరింత చేరువ కావాలని చెప్పారు. అందులో భాగంగా దాదాపుగా 80 శాతం మంది శాసనసభ్యులు సీఎం జగన్ ఆశయాలకు అనుగుణంగా, లక్ష్యాలకు దగ్గరగా నిత్యం ప్రజల్లో ఉంటూ తమ గ్రాఫ్‌ను పెంచుకుంటూ వస్తున్నారు. 20 శాతం మందిలో మాత్రం మార్పు కనిపించడం లేదు. బహుశా అటువంటి వారి విషయంలో వచ్చే వర్క్‌షాప్‌లో సీఎం జగన్ సీరియస్ అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

**175 నియోజకవర్గాలపై.. తాజా సర్వే**

ఎన్నికల సమయం దగ్గర పడుతున్నకొద్దీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 175 నియోజకవర్గాలపై ఫోకస్ పెంచుతున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్ ల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. తాజాగా ఈ నెల 21వ తేదీ గడప గడపకు మన ప్రభుత్వంపై వర్క్‌షాప్ నిర్వహించబోతున్న నేపథ్యంలో గడిచిన మూడు నెలలుగా ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఎన్నిరోజులు పర్యటించారు. ప్రజలతో ఎంత సేపు మాట్లాడారు..ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలపై ఏవిధంగా ప్రచారం చేస్తున్నారు..ప్రజలకు ఏ తరహాలో అవగాహన కల్పిస్తున్నారు..ఇలా అన్ని కోణాల్లో వారి పనితీరును ఆరా తీస్తూ ఆ దిశగా తాజా సర్వే నివేదికలను సీఎం జగన్ తెప్పించుకున్నట్లు తెలుస్తోంది. ప్రత్యేకించి తెలుగుదేశం శాసనసభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో వైసీపీ ఇన్‌చార్జ్ లను నియమించింది. అలాగే ఇటీవల పార్టీ నుంచి సస్పెండ్ చేసిన నలుగురు శాసనసభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న నాలుగు నియోజకవర్గాలకు కూడా సీఎం జగన్ ఇన్‌చార్జ్ లను నియమించారు. ఒక్క ఉదయగిరికి మాత్రమే పరిశీలకులుగా మెట్టుకూరు ధనుంజయరెడ్డిని నియమించారు. ఆ నియోజకవర్గానికి ఇన్‌చార్జ్ ను నియమించాల్సి ఉంది. అయితే మిగిలిన నియోజకవర్గాల్లో ఇన్‌చార్జ్ ల పనితీరు ఎలా ఉంది. గడిచిన మూడు నెలలుగా వారు ప్రభుత్వ పథకాలను ఎలా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు..పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారా..లేదా ఇలా వారి పనితీరుపై కూడా ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. మొత్తం మీద 175 నియోజకవర్గాలకు సంబంధించి క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతుందో సీఎం జగన్ తెలుసుకోవడంతో పాటు అందుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తెప్పించుకుని పరిశీలిస్తున్నారు.

**కఠిన నిర్ణయాలు తీసుకునే యోచన**

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చాలా మంది శాసనసభ్యులు సీఎం జగన్ వేగాన్ని అందుకోలేకపోతున్నారు. ఆయన ఆలోచనకు అనుగుణంగా ప్రజలతో కలిసి అడుగులు వేయలేకపోతున్నారు. కనీసం నియోజకవర్గంలో వారం రోజులు కూడా పర్యటించలేకపోతున్నారు. కొంత మంది అయితే అసలు నియోజకవర్గాల్లో మొక్కుబడిగా అలా వెళ్లి..ఇలా వచ్చేస్తున్నారు. పలువురు మంత్రులు కూడా ఆశించిన స్థాయిలో ఆయా జిల్లాలపై పట్టు సాధించలేకపోతున్నారు. అటువంటి వారి విషయంలో సీఎం జగన్ కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత వర్క్‌షాప్‌లో సీఎం జగన్ చాలా స్పష్టంగా సభ్యులకు చెప్పారు. గెలుపు గుర్రాలకే అవకాశమిస్తామని, ఎవరినీ దూరం చేసుకోవడం తనకిష్టం లేదని, ఇక్కడ ఉన్న వారంతా గెలిచి తనతో పాటు అసెంబ్లి%ఎ%లో అడుగు పెట్టాలని కోరుకుంటున్నానని, ఆ దిశగానే అందరూ తమ పనితీరును మెరుగుపరుచుకుని ప్రజా ఆదరణను పొందాలని స్పష్టంగా చెప్పారు. అయినా కొంతమందిలో మార్పు కనిపించడం లేదు. అటువంటి వారి విషయంలో ఆయన కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**ఈ నెల 23 నుండి..జగనన్న సురక్ష**

ఈ నెల 23 నుండి వచ్చే నెల 23 వరకు నెలరోజుల పాటు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా 9 రకాల సేవలను ప్రజలకు అందించే క్రమంలో పెద్దఎత్తున ప్రచారం చేయాలని ఇప్పటికే ప్రభుత్వ పెద్దలు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## పీఎస్‌యూల్లో 2 లక్షల ఉద్యోగాల కోత..

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ రంగ సంస్థల్లో 2014లో 16.9 లక్షల ఉద్యోగాలు ఉంటే, 2022 నాటికి 14.6 లక్షలకు పడిపోయాయి– అని పేర్కొన్నారు. 'అభివృద్ధి చెందుతున్న దేశంలో ఉద్యోగాలు తగ్గిపోవడమా? బీఎస్ఎన్ఎల్‌లోనే 1.81 లక్షల ఉద్యోగాలు తగ్గిపోయాయి. సెయిల్‌లో 61,928, ఎంటీఎన్ఎల్‌లో 34,997, ఎన్ఈసీఎల్‌లో 29,1410, ఎఫ్‌సీఐలో 28,063, ఓఎన్జీసీలో 21,120 ఉద్యోగాలు తగ్గిపోయాయి' అని రాహుల్ గాంధీ గుర్తు చేశారు. '2014 లోక్ సభ ఎన్నికల ప్రచారంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బూటకపు వాగ్దానాలు చేసిన వారే ఈనాడు రెండు లక్షలకు పైగా ఉద్యోగాలు కుదించారు. ఈ సంస్థల్లో కాంట్రాక్ట్ నియామకాలు దాదాపు రెట్టింపయ్యాయి. చివరకు ఈ కంపెనీలను ప్రైవేట్ వారికి అప్పగించే కుట్ర దాగి ఉందా?' అని రాహుల్ ప్రశ్నించారు. పారిశ్రామికవేత్తలకు రుణాలు మాఫీ చేసి, ప్రభుత్వోద్యోగాలు తగ్గించడమే అమృత్ కాల్ పాలనకు నిదర్శనమా? అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు.

## జగనన్న ఆణిముత్యాలలో భాగంగా 50 వేలను వంశీకృష్ణకు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అందజేత



జగ్గయ్యపేట జూన్ 18 ప్రజా పాలన ప్రతినిధిపట్టణం లో ఉదయభాను స్వగృహంలో జరిగిన కార్యక్రమం లో మండలంపరిధిలో అగ్రహారం గ్రామానికి చెందిన ఆడోతు వంశీకృష్ణ కృష్ణాజిల్లా మోపిదేవి మండలం జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల నందు ఇంట ర్మీడియట్ పరీక్షల్లో 1000 మార్కులకు గాను 953 మార్కులతో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన సం దర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను వంశీకృష్ణను సన్మా నించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను,విద్యార్థులను ప్రో త్సహించి వారికి సమాజంలో మంచి గౌరవ ప్రతిష్టలు పెంచేందుకే మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జ గనన్న ఆణిముత్యాలు అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. జగనన్న ఆణిముత్యాల ద్వారా వంశీ కృష్ణకు 50వేల రూపాయల నగదును,ప్రశంస పత్రాన్ని అందుకున్నాడు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పే రెంట్స్ కమిటీ ల చైర్మన్, పెంటి శ్రీనివాసరావు, మాట్లా డుతూ, మహాత్మ జ్యోతిరావు గురుకుల పాఠశాల ప్రి న్సిపాల్ వీర్ల రవి, పాఠశాల లెక్చరర్లకు మరియు రా ష్ట్ర జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల కార్యద ర్శి కృష్ణమోహన్ రావుకి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె డి సి సి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీ కాంత్ బాజీ,,అగ్రహారం గ్రామ నాయకులు తదితరు లు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ వారి చేయూత





పల్నాడు జిల్లా. వినుకొండ. జూన్ 18. (ప్రజాపాలన ప్రతినిధి) నూజెండ్ల మండలం తెల్లపాడు గ్రామపంచాయతీ టి అన్నవరం గ్రామంలో మూడు పూరీలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ద్వారా అగ్ని ప్రమాదాన్ని గురై కట్టుబట్టలతో ఇబ్బంది పడుతున్నటువంటి వారికి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ద్వారా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు వినుకొండ మాజీ శాసనసభ్యులు వారు స్థాపించిన శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈరోజు అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం, బియ్యం, వంట సామాగ్రి, బట్టలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని అగ్ని ప్రమాద బాధితులకు తాము అండగా ఉంటామని ప్రభుత్వం త్వరితగతిన బాధితులకు ఇల్లు మంజూరు చేసి వారికి ఆర్థిక సహాయం చేయాలని లేనిపక్షంలో బాధితుల తరపున పోరాడుతామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ విగ్రహాలను ఆవిష్కరించిన తెదేపా నాయకులు కింజరపు అచ్చం నాయుడు, తంగిరాల సౌమ్య

నందిగామ జూన్ 18 ప్రజాపాలన ప్రతినిధి: నియోజ కవర్గ వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నంద మూరి తారక రామారావు విగ్రహాలను వివిధ గ్రామాల లో ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలు గుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు కింజారపు అచ్చం నాయుడుముఖ్యఅతిథిగా హాజరై మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో చందర్లపాడు మండ లంలోని పొక్కునూరు కొడవటికల్లు గ్రామాలలో ఆవి ష్కరిం చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్(చిన్ని) తెలుగుదేశం పా ర్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రివర్యులు దేవి నేని ఉమామహేశ్వర రావు, తెలుగుదేశం పార్టీ ఎన్టీ ఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి శావల దేవదత్ , తదితర నాయకులు పాల్గొన్నారు

# అమర్నాథ్ హత్యను తీవ్రంగా ఖండించిన పట్టణ టీడీపీ బీసీ నాయకులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 18. (ప్రజాపాలన ప్రతినిధి):పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన పట్టణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి తురక వీరస్వామి,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ,పల్నాడు జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఉసిరికాయల అంకారావు మాట్లాడుతూ నిన్న బాపట్ల జిల్లా వట్టిచెరుకూరు మండలం రాజోలు గ్రామంలో బీసీ కులానికి చెందిన అమర్నాథ్ పై వైసీపీ కార్యకర్త వెంకటేశ్వరరెడ్డి చేసిన హత్యాకాండను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అమర్నాథ్ వాళ్ళ అక్కను ర్యాగింగ్ చేస్తున్నారని వెంకటేశ్వరరెడ్డి వాళ్ల తల్లిదండ్రులకు మీ అబ్బాయి మా అక్కను వేధిస్తున్నాడని చెప్పడంతో అమర్నాథ్ పై వెంకటేశ్వరరెడ్డి కక్ష పెట్టుకొని దారి కాచి దాడి చేసి నోట్లో గుడ్డలు పెట్టి పెట్రోల్ పోసి చంపారని ఇంతటి దారుణానికి ఒడిగట్టిన వెంకటేశ్వరరెడ్డి ని అతని అనుచరులను కఠినంగా శిక్షించాలని కోరారు,పల్నాడు జిల్లా వడ్డెర సాధికార సమితి కన్వీనర్ వేముల ఆంజనేయులు,4వ వార్డు ఇంచార్జ్ వాయిరి వెంకట్రావు,పట్టణ టిఎన్టియుసి అధ్యక్షులు యరగని వెంకట్(లడ్డు) మాట్లాడుతూ నిన్న అమర్నాథ్ పై వెంకటేశ్వరరెడ్డి చేసిన హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని. ఇంతటి దారుణానికి వడిగట్టిన వెంకటేశ్వరరెడ్డిని అతని అనుచరులను కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో బీసీ సంఘాల అందరూ ఏకమై నిరసనలు చేపడుతామని హెచ్చరించారు. రాష్ట్ర కుమ్మర శాలివాహన సాధికార సమితి మీడియా కోఆర్డినేటర్ నడికుడి వెంకటేశ్వరరావు,రాష్ట్ర మొండిబండ సాధికార సమితి కన్వీనర్ బిజ్జిలి వెంకట్రావు,పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జమ్మిశెట్టి రామకృష్ణ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి బీసీలకు రక్షణ లేకుండా పోయిందని ఎక్కడ పట్టిన బీసీలపై దాడులు చేయటం పరిపాటిగా మారిందని,గురజాల నియోజకవర్గంలో వైసిపి నాయకులు చేస్తున్న అక్రమ మైనింగ్ క్వారీ గుంతల్లో పడి ముక్కు పచ్చలారని ఎనిమిది మంది చిన్నారులు చనిపోయారని వడ్డెర సోదరులు కూలి రేట్లు పెంచమన్నం దుకు వారిపై అతికిరాతకంగా దాడి చేసి నీలకంఠ బాబు అనే వ్యక్తిని చంపిన ఘనత మీది కాదని ప్రశ్నించారు. 13,14వ వార్డు ఇంచార్జి సుతారు నాగమల్లేశ్వరరావు,పట్టణ టిడిపి సీనియర్ నాయకులు కుంచపు శీను,26వ వార్డు ఉపాధ్యక్షులు నిడుబ్రోలు రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పాలన రావణకాష్టంలా తయారైందని ఎక్కడ పట్టిన బీసీలపై దాడులు తప్ప బీసీలకు చేసింది ఏమీ లేదని అందుకు నిదర్శనవేం నిన్న అమర్నాథ్ ని అతికిరాతకంగా పెట్రోల్ పోసి తగలబెట్టి చంపడం అని రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ నాలుగున్నర సంవత్సరాలలో వైసిపి నాయకులు 25 వేల మందికి పైన బీసీలపై దాడులు చేయడం ఇదేనా బీసీలకు మీరు చేసిన మంచి ఇకనైనా మీ వైసీపీ నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని బీసీలపై దాడులు ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీలందరూ కూడా ముక్త ఖండంతో ఏకమై వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపే విధంగా చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తాళ్ల వాసు,ఉసిరికాయల తిరుమల రావు,దేవళ్ళ దుర్గారావు,నల్లబోతుల గాలయ్య,లాకా సైదారావు,వాయిరి ప్రసాద్,నడికోట సత్యనారాయణ,బత్తుల చిన్న వెంకటేశ్వర్లు,తోట ఏడుకొండలు, శాతరాజుపల్లి శ్రీనివాసరావు,సింగు హనుమంతరావు,టి.సదాశివ శంకర్,తెల్లబాటి గోపాలకృష్ణ,ఐ. కోటేశ్వరరావు, వి. వెంకటరమణ,కుంచపు హనుమంతరావు,వెన్ను సాంబశివ రావు, నాయుని హనుమయ్య, కృష్ణ పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రజల క్షేమం,సంక్షేమానికి, భవిష్యత్తుకు చంద్రబాబు నాయుడు గ్యారెంటీ

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా. చదలవాడ అరవింద బాబు**





పల్నాడు జిల్లా . నరసరావుపేట . జూన్ 18 (ప్రజాపాలన ప్రతినిధి):నరసరావుపేట పట్టణంలోని స్థానిక 05 వార్డు శివ సంజీవయ్య కాలనీలో శనివారం నాడు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా. చదలవాడ అరవింద బాబు ఇంటింటికి తిరుగుతూ... టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మహానాడు వేదికగా ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ప్రకటించిన మేనిఫెస్టోను ప్రచారం చేశారు. రాష్ట్ర ప్రజల క్షేమం,సంక్షేమం,భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో సంక్షేమ పథకాలు ప్రకటించారని డా. చదలవాడ అరవింద బాబు ప్రజలకు తెలిపారు. వైసీపీ రౌడీల క్షేమం,సంక్షేమమే దేయంగా జగన్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ లో అరాచక పాలన సాగిస్తూ సామాన్యుల హక్కులను అరిస్తున్నారని డా. చదలవాడ అరవింద బాబు మండిపడ్డారు. జగన్ రెడ్డి పాలనలో సామాన్యులు ఏమి కొనేటట్టు లేదు,ఏమి తినేటట్టు లేదని ఆదాయం చూస్తే పాతాళంలోకి ధరలు చూస్తే ఆకాశం అంటుతున్నాయని జగన్ రెడ్డి ముఖ్యమంత్రిలా కాకుండా పన్నుల వ్యాపారిగా ప్రజలను పీక్కుతింటున్నారని డా. చదలవాడ ఎద్దేవాచేశారు. ల్యాండ్,శాండ్,వైన్,మైన్,గుట్కా,గంజాయి,రేషన్ మాఫియాలతో వైసీపీ ఎమ్మెల్యేలు సహజ వనరులను దోచుకుంటున్నారని మండిపడ్డారు. సహజ వనరులను దోచుకొని ప్రజలను పీక్కుతినే వైసీపీ రాబందులను ఓడించి రాష్ట్రం దాటించాలని డా. చదలవాడ అరవింద బాబు ప్రజలను కోరారు. ఒక్క అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని,గెలిపిస్తే నరసరావుపేట నియోజకవర్గ భవిష్యత్తుకు బాధ్యత నాదని డా. చదలవాడ అరవింద బాబు ప్రజలకు తెలిపారు. వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నరసరావుపేట నియోజకవర్గంలో దోచుకున్న ప్రతి ఒక్క రూపాయిలు తిరిగి తీసుకొచ్చి నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చు చేస్తానని నరసరావుపేటను రాష్ట్రంలోని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామీ ఇచ్చారు. అరవింద బాబుకు మీరు ఇచ్చే ఒక్క అవకాశం నరసరావుపేట అభివృద్ధికి మీరు ఇచ్చే సహకారమని డా. చదలవాడ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైసిపి మండల యూత్ ప్రెసిడెంట్ గా బజారు సాయి ని నియమించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభా ను



జగ్గయ్యపేట జూన్ 18 ప్రజాపాలన ప్రతినిధి మండల యూత్ ప్రెసిడెంట్ గా తక్కెళ్ళపాడు గ్రామానికి చెంది న వైఎస్ఆర్సిపి నాయకులు బజారు సాయిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, సామినేని ఉదయభాను నియమించారు. అదేవిధంగా తక్కెళ్ళపాడు గ్రామ పా ర్టీ అధ్యక్షులుగా ఆదిమళ్ల ముత్యాలు గారిని,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఆదిమళ్ల ఏసోబుని ని యమించిన సందర్భంగా పట్టణం భాను స్వగృహం లో ఉదయభాను సతీమణి సామినేని విమలభానుని మర్యాదపూర్వక కలవడం జరిగింది. అనంతరం ని యమితులైన వారికి విమలభాను అభినందనలు తె లియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్య క్షులు మండవ శ్రీనివాస్ గౌడ్,ముక్త్యాల మాజీ ఎంపీ టీసీ షాబుద్దీన్,వేదాద్రి గ్రామ నాయకులు స్వామి యాదవ్,తక్కెళ్ళపాడు గ్రామ నాయకులు బైరబోయి న బాబు,వట్టికూటి శ్రీను,పిన్నెల్లి కొండలు,తమ్మవరపు వీరబాబు పాల్గొన్నారు.

## మణిపూర్ మండుతుంటే నోరు మెదపని మోదీ : మల్లికార్జున్ ఖర్గే

(మొదటి పేజీ తరువాయి)

మణిపూర్‌ను సందర్శించేందుకు అఖిల పక్ష బృందాన్ని కేంద్రం అనుమతించాలని ఖర్గే డిమాండ్ చేశారు. మణిపూర్‌లో పరిస్థితి ఆందోళనకరంగా మారినా ప్రధాని మోదీ మౌనం దాల్చారని విమర్శించారు. రాష్ట్రంలో పరిస్థితిపై చర్చించేందుకు ఎలాంటి సమావేశం ఏర్పాటు చేయలేదని, అఖిల పార్టీ సమావేశానికీ మోదీ చొరవచూపలేదని దుయ్యబట్టారు. మీ ప్రభుత్వం మణిపూర్‌ను భారత్‌లో భాగంలా చూడటం లేదని అనిపిస్తోందని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని కాంగ్రెస్ చీఫ్ స్పష్టం చేశారు. మిత్తై ఇతర వర్గాల మధ్య అల్లర్లతో మణిపూర్ కొద్దిరోజులుగా అట్టుడుకుతుండగా తాజా అల్లర్లు ఆందోళన రేకెత్తిస్తున్నాయి. మే 3న జరిగిన ర్యాలీ అనంతరం హింస ప్రజ్వరిల్లడంతో పలు జిల్లాల్లో రాష్ట్ర ప్రభుత్వం కర్ఫ్యూ విధించింది. ఇక మణిపూర్ మండుతుంటే మీ ప్రభుత్వం నిద్రలో జోగుతున్నదని ఖర్గే ట్విట్టర్ వేదికగా విమర్శలు గుప్పించారు. మణిపూర్‌లో శాంతిని భగ్నం చేస్తున్న శక్తులపై చర్యలు చేపట్టి ప్రధాని రాజధర్మాన్ని అనుసరించాలని ఆయన కోరారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన


సంపాదకీయం

సోమవారం 19, జూన్ 2023

# సికిల్ సెల్‌పై అప్రమత్తత ఏదీ ?

సికిల్ సెల్ వ్యాధి చికిత్సకు సరైన మందులు లేనందున, సికిల్ సెల్ క్యారియర్లను గుర్తించి వారి మధ్య వివాహాలను నిరోధించడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చు. ఈ వ్యాధిని త్వరితంగా నివారించాలని, నివారించకపోతే దుష్పరిణామాలు తప్పవని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నా మన దేశంలో పాలకులకు మాత్రంౖది ఏమాత్రం పట్టడం లేదు. కేంద్ర ప్రభుత్వం మిషన్ మోడ్ 2047ని ప్రకటించింది. మిషన్ మోడ్‌ను ప్రకటిస్తే చాలదు. దానిని అమలు చేసే చిత్తశుద్ధి కావాలి. సికిల్ సెల్ వ్యాధిని ప్రజా ఆరోగ్య సమస్యగా గుర్తించాలని 2008 డిసెంబర్ 22న జరిగిన ఐక్య రాజ్య సమితి 63వ జనరల్ అసెంబ్లీ ప్లీనరీ సమావేశం ప్రత్యేకంగా తీర్మానించింది. సికిల్ సెల్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఐక్య రాజ్య సమితి తన సభ్య దేశాలన్నిటినీ కోరింది. 2009 నుండి ప్రపంచ దేశాలన్నీ జూన్ 19న అంతర్జాతీయ సికిల్ సెల్ వ్యతిరేక దినంగా పాటిస్తున్నాయి. ఈ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు కషి చేస్తున్నాయిౖది మొదటి సారిగా వెస్టిండీస్లోని గ్రెనిడా ద్వీపానికి చెందిన ఒక్క దంత వైద్య విద్యార్థిలో గుర్తించడం జరిగింది. ప్రారంభంలో ఆఫ్రికన్ ప్రాంతంలో వ్యాధి లక్షణాలు కనిపించినా, తరువాతి కాలంలో భారత దేశంలో అనేక ప్రాంతాల్లో వేగంగా విస్తరించింది. ముఖ్యంగా మన దేశంలో గిరిజన ప్రాంతాల్లో వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంది. 2020 నాటికి సికిల్ సెల్ అనీమియా అనే జన్యు పరమైన వ్యాధిని కలిగిన వారిలో ఉన్న రక్తహీనత నిర్మూలించడానికి 2018 లో కేంద్ర ప్రభుత్వం "అనీమియా ముక్త భారత్" కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించింది. అయితే ఆ లక్ష్యాన్ని 2023 నాటికి కూడా చేరుకోలేదు. 2023-24 బడ్జెట్లో మిషన్ మోడ్ 2047 పేరుతో మరో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. సికిల్ సెల్ అనీమియాతో పాటు రక్త రుగ్మతలు, రక్తాన్ని ప్రభావితం చేసే అనేక రకాల వ్యాధులను నివారించడానికి కేంద్ర కుటుంబ ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన మార్గదర్శకాలను కేరళ వంటి రాష్ట్రాలు మినహా ఎక్కువ రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాలు లేవు. సికిల్ సెల్ వ్యాధి లేదా సికిల్ సెల్ అనీమియా లేదా కొడవలి కణ రక్తహీనత అనేది వంశపారంపర్యంగా సంక్రమిస్తున్న రక్త రుగ్మత. సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్రరక్త కణాలు గుండ్రంగా పెప్పెర్‌మింట్ల ఆకారంలో ఉంటాయి. ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీరమంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ఆక్సిజన్‌ను సరఫరా చేస్తుంటాయి. అయితే కొంతమందిలో జన్యుసంబంధ మార్పుల వల్ల ఎర్ర రక్త కణాలు కొడవలి (సికిల్) ఆకారంలోకి మార్పు చెందుతాయి. ఈ సికిల్ సెల్ ఉన్నవారి రక్తకణంలోని ఒక జన్యువు సికిల్ సెల్‌గానూ, ఒకటి మామాలుగానూ ఉన్నట్లయితే అటువంటి వారిని సికిల్ సెల్ క్యారియర్లు అంటారు. వీళ్లకి మామూలుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవు. అయితే వివాహం చేసుకున్న దంపతులకు ఇటువంటి లక్షణాలు ఉన్నట్లయితే వారికి పుట్టిన పిల్లలకు రక్తకణంలోని రెండు జన్యువులూ వంపు తిరిగి ఉంటాయి. అటువంటి పిల్లలకు పుట్టుకతోనే ఆరోగ్య సమస్యలు మొదలవుతాయి. సాధారణ రక్త కణాల జీవితకాలం 120 రోజులైతే సికిల్ సెల్ రక్త కణాల జీవిత కాలం 20 నుంచి 25 రోజులు మాత్రమే. సికిల్ సెల్ రక్త కణాల జీవిత కాలం తక్కువగా ఉండడం వలన, వేగంగా కొత్త ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి కాకపోవడంతో ఈ వ్యాధి కలిగిన వారు రక్తహీనతకు గురవుతారు. అంతేకాక సికిల్ సెల్ రక్తకణాలు వంపుతిరిగి ఉండటం వల్ల రక్తనాళాల్లో రక్తం సరిగ్గా ప్రవహించలేక శరీర భాగాలకు ఆక్సిజన్ అందటం తగ్గిపోతుంది. అందువల్ల ఈ వ్యాధి ఉన్నవారు తగిన చికిత్స తీసుకోకపోతే చిన్న తనంలోనే చనిపోతారు. ఈ వ్యాధి కలిగిన వారి సగటు జీవిత కాలం 42-48సవత్సరాలు. జన్యుపరమైన మార్పుల వలన ఏర్పడుతున్న ఈ రక్తహీనత జబ్బుకు సరైన మందులు లేవు. భారత దేశంలో 17 రాష్ట్రాల్లో సికిల్ సెల్ వ్యాధి సుమారు 20 లక్షల మంది కలిగి ఉన్నారని ఒక అంచనా. కేంద్ర ప్రభుత్వం మిషన్ మోడ్ 2047 పేరుతో సికిల్ సెల్ డిసీజ్‌ను పూర్తిగా నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దేశ వ్యాప్తంగా 200 జిల్లాలో 40 ఎండ్ల లోపు వయస్సు కలిగిన 7 కోట్ల మంది గిరిజనులకు 2025-26 నాటికి ప్రత్యేకంగా వ్యాధి నిర్ధారణ కోసం స్క్రీని%శీ%గ్ చేయాలని నిర్ణయించింది. కానీ 2022-23 సంవత్సరంలో కోటి మందికి స్క్రీనింగ్ చేయాలని లక్ష్యం ఉంటే కేవలం 1,05,954 మందికి చేస్తే 5,959మందికి వ్యాధి నిర్ధారణ అయ్యింది. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన లెక్కల ప్రకారం 2016-18 సంవత్సరంలో 1,13,83,664 మందికి స్క్రీనింగ్ చేస్తే 9,96,368 మందికి పాజిటివ్ వస్తే 9,49,057 మందికి వ్యాధి లక్షణాలుంటే 47311మందికి వ్యాధి నిర్ధారణ అయ్యింది. ప్రపంచంలోనే వ్యాధి తీవ్రత అధికంగా ఉన్న దేశాల్లో మన దేశంలో రెండో స్థానంలో ఉంది. ప్రతి సంవత్సరం సుమారు 40వేల మంది పిల్లలు ఈ వ్యాధితో పుడుతున్నారని అంచనా. ప్రతి ఏటా 50శాతం మంది పిల్లలు 5 సంవత్సరాల కంటే ముందే చనిపోతున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సూచన మేరకు సికిల్ సెల్ వ్యాధి పై అవగాహన , నివారణ కోసం విశ్వ విద్యాలయాల గ్రాంట్స్ కమీషన్ ఉన్నత విద్య సంస్థలకు సంబంధిత పాఠ్యాంశాల్లో సికిల్ సెల్ వ్యాధికి సంబంధించిన అధ్యాయాన్ని చేర్చి వారసత్వంగా వచ్చే రక్త రుగ్మతలు, కొడవలి కణం, దాని కారణాలు, చికిత్స, వారసత్వ నమూనా, పరీక్షించే విధానాలు, నివారణపై పాఠ్యాంశాల్లో భాగంగా బోధించాలని నిర్ణయించింది. 18 నుంచి 34 శాతం మంది ఆదివాసీలు సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న రాష్ట్రాల్లో కేరళ తర్వాత తెలంగాణ రెండో స్థానంలో ఉంది. మధ్యప్రదేశ్ జనాభాలో 15 నుండి 33 శాతం ఉన్నట్లు ముంబైకి చెందిన ఇనిస్టిట్యూట్ అధ్యయనం పేర్కొంది. ఆటోసోమల్ రిసెసివ్ డిజార్డర్, గుర్తించబడకపోతే పేరెంట్ క్యారియర్‌ల ద్వారా ఒక తరం నుండి మరొక తరానికి వ్యాపిస్తుంది."తల్లిదండ్రులిద్దరిలో సికిల్ సెల్ హిమోగ్లోబిన్ లక్షణాలు ఉంటే ఈ వ్యాధి ఒక తరం నుండి మరొక తరానికి వ్యాపించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, ఆసిఫాబాద్,మహబూబ్ నగర్ తదితర జిల్లాల్లోని గిరిజనులు, ఆదివాసీల్లో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉందని అనేక అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. ప్రాణాంతకమైన మలేరియా లక్షణం అయిన ప్లాస్మోడియం ఫల్సిఫరమ్ నుండి నుండి గిరిజనుల ప్రాణాలను కాపాడడంలో సికిల్ సెల్ డిసీజ్ దోహదపడుతుందని జబల్‌పూర్‌లోని ట్రైబల్ హెల్త్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ అధ్యయనం వెల్లడించింది. మలేరియాకు పాజిటివ్‌గా పరీక్షించబడిన 78 శాతం ఆదివాసీలు ప్లాస్మోడియం ఫాల్సిపరమ్ లక్షణాన్ని కలిగి ఉండడం వల్ల సికిల్ సెల్ అనీమియా ఎక్కువగా ఉన్నా గిరిజనుల్లో మరణాల సంఖ్య తక్కువగా ఉంది. "సికిల్ సెల్ అనీమియాతో ప్రజలు ఎక్కువగా బాధపడుతున్న ప్రదేశాలలో మలేరియా ప్రాబల్యం తక్కువగా ఉంటుంది సికిల్ సెల్ అనీమియా రోగులలో కూడా మలేరియా వైరస్ లక్షణాలు తక్కువగా ఉంటాయి" అని జబల్‌పూర్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన సీనియర్ పరిశోధకుడు డాక్టర్ జ్ఞాన్‌చంద్ చెప్పారు.

# అసత్యాల గ్రహణంలో చరిత్ర !



మళ్లీమనం, భారతదేశ గతం చుట్టూ తిరుగుతున్న ఒక నిరంతర, ఎంతకూ తేలని చర్చ నడుమ ఉన్నాం. మన చరిత్రపైనా, ముఖ్యంగా మొగల్ సామ్రాజ్య కథ- పాఠశాలల్లో బోధిస్తున్న తీరు తెన్నులపైనా మనలో కొంతమందికి తీవ్ర ఆక్షేపణ ఉన్నది. గతాన్ని గురించిన మిథ్యా జాతీయవాద దృక్పథానికి పేరు పొందిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, దాని అనుబంధ సంఘాల వారు తమ సహచర పౌరులు కొంతమందిని విదేశీయులుగా పరిగణిస్తున్నారు. ఆ 'విదేశీయులు' మధ్యయుగాల ముస్లిం పాలకుల సంతతి వారని ఈసడిస్తున్నారు. నిజం చెప్పాలంటే, మధ్యయుగాల నాటి టర్కో -ఆఫ్ఘాన్ లేదా అరబిక్ ప్రభువర్గం వారు తమ పూర్వీకులని చెప్పుకునే, చెప్పుకోగల వారు నేడు దేశంలో అసలు లేరు. భారతీయ ముస్లింలలో అత్యధికులు పలు కారణాలతో ఇస్లాంను స్వీకరించిన హిందూ మతస్థులే. ఆ హిందువులలో కొంతమంది బలవంతపు మత మార్పిళ్ల వల్లే ముస్లింలు అయ్యారన్నదీ వాస్తవమే. చరిత్ర విషయమై ప్రస్తుత అధికార రాజకీయ శ్రేణులు చిరాకుపడడానికి అసలు కారణం రాజకీయమే. అల్పసంఖ్యాకులకు వ్యతిరేకంగా అధిక సంఖ్యాకులను రెచ్చగొట్టి ఎన్నికలలో లబ్ధి పొందడానికే, ఏడు శతాబ్దాల ముస్లిం సుల్తానుల పాలన పూర్తిగా మత సంఘర్షణలమయంగా చిత్రిస్తున్నారు. ఈ భావనను కొంతమంది గుడ్డిగా విశ్వసిస్తున్నారు. ఈ వికృత ప్రచారం ఇప్పుడు ఒక జాతీయ కాలక్షేపంగా పరిణమించింది. చరిత్ర గురించి తప్పుడు కథనాలు విస్తృతంగా ప్రచారమవుతున్నాయి. వాట్సాప్ నెట్‌వర్క్ ద్వారా నిత్యం ప్రచారమవుతున్న విద్వేష భావాలను మనలో చాలామంది మనస్సుకు ఎక్కించుకుంటున్నారు. రక్త గతం చేసుకొంటున్నారు. మరింత విచారకరమైన విషయమేమిటంటే భారత జాతీయోద్యమ ఘట్టాలతో సహా మన గత రెండు శతాబ్దాల చరిత్ర వక్రీకరణకు గురవుతోంది. భారత స్వాతంత్ర్య పోరాట మహోదాత్త చరిత్రను సంకుచితపరుస్తున్నారు. ఈ 'కొత్త చరిత్ర' మన జాతీయోద్యమ నాయకుల మధ్య అభిప్రాయ విభేదాలను నొక్కి చెపుతోంది. నెహ్రూ,- పటేల్, బోస్,- గాంధీల మధ్య వివిధ అంశాలపై ఉన్న విభేదాలకు అనవసర ప్రాధాన్యమిస్తూ బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా వారు సమైక్యంగా చేసిన పోరాట చరిత్రను తక్కువ చేస్తున్నారు. గాంధీ, నెహ్రూ, పటేల్, మౌలానా ఆజాద్ తదితరులు హిందూ మహాసభ, ముస్లిం లీగ్‌ల నేతృత్వంలోని మతతత్వ శక్తులను సమైక్యంగా సవాల్ చేశారు. ప్రస్తుత పాలకుల కరడుగట్టిన మతతత్వం మౌలానా ఆజాద్‌ను సైతం సహించలేకపోతోంది. ఏ విచ్ఛిన్నకర ధోరణులకు వ్యతిరేకంగా ఆజాద్ తన జీవితమంతా పోరాడారో ఆ సంకుచితత్వ వైఖరులకే ఇప్పుడు ఆయన బాధితుడు అయ్యారు. ఇప్పుడు కొంతమంది చరిత్రకారులు బీజేపీ రాజకీయ అవసరాలకు అనుగుణంగా కథలు అల్లుతున్నారు. వారిలో చాలామంది అసలు చరిత్రకారులే కాదు. అధికార పార్టీ రాజకీయ భావజాలానికి అనుగుణంగా ఆర్థికవేత్తలు సైతం చరిత్ర గ్రంథాలను రాసేస్తున్నారు. దీనివల్ల సత్యానికి గ్రహణం పడుతోంది. చరిత్ర రచన,- బోధనలో ఎన్‌సిఇఆర్‌టి, ఐసీహెచ్‌ఆర్ (భారతీయ చారిత్రక పరిశోధనా మండలి) జోక్యాన్ని ఈ సంకుచిత భావజాల దృక్కోణం నుంచే అర్థం చేసుకోవలసి ఉంది. ప్రస్తావిత దృక్కోణం నుంచి రాసినప్పుడు అది ఒక అసంబద్ధ చరిత్ర మాత్రమే అవుతుంది. ఉదాహరణకు మొగల్ చక్రవర్తుల ఆస్థాన చరిత్రకారుల కథనాలను ఉపేక్షిస్తే భావి తరాలకు మొగల్ చరిత్ర మాత్రమే కాకుండా తోడర్ మల్, తాన్‌సేన్, మాన్ సింగ్, బీర్బల్ మొదలైన ఉదాత్త చారిత్రక పురుషుల గొప్ప వారసత్వాన్ని సైతం కోల్పోవలసివస్తుంది. అక్బర్ గురించిన ప్రస్తావన లేకుండా మహారాణా శౌర్యాన్ని వర్ణించగలమా? ఔరంగజేబు రాజ్యాధికారం కోసం సొంత అన్నదమ్ములనే హతం చేశాడు. కానీ, పెద్దన్న దారా షుకో గొప్ప విద్వాంసుడు. కొన్ని ఉపనిషత్‌లను పర్షియన్ భాషలోకి అనువదించాడు. 17వ శతాబ్దంలో దారాను మించిన ఉదారవాది మరొకరు మన సమాజంలో లేడు. నాడు ఔరంగజేబుకు ఎంతో మంది రాజపుట్ కులీనులు మద్దతిచ్చారు. మరెవ్వరికంటే ఔరంగజేబే తమ ప్రయోజనాలను సమర్థంగా కాపాడగలడనే భరోసా ఉండడం వల్లే అతడికి వారు మద్దతునిచ్చారు. తమ తమ ప్రయోజనాలను కాపాడుకునేందుకు రాజపుట్ కులీనులు మొగల్స్‌కు బాసటగా నిలబడ్డారు. ప్రాచీన భారతదేశ చరిత్రలో మహోన్నతుడైన అశోకుడుని సైతం ఈ మతతత్వవాదులు తప్పుపడుతున్నారు. బౌద్ధ మతానుయాయిగా అశోకుడు అహింసా సిద్ధాంతాలను అనుసరించడం వల్లే మౌర్య సామ్రాజ్యం బలహీనపడిందనేది వారి వాదన. ఈ వివాదంలోకి నెహ్రూను సైతం లాగారు. స్వాతంత్ర్యానంతరం ఆయన అనుసరించిన సోషలిస్ట్ సిద్ధాంతాలకు మద్దతుగానే అశోకుడి చరిత్రను సమున్నతంగా రాశారని ఆరోపిస్తున్నారు. 1916 మే 31న అహ్మద్‌నగర్‌లో లోకమాన్య బాల గంగాధర్ తిలక్ ఒక ఉపన్యాసాన్ని వెలువరిస్తూ 'విదేశీయుడు అంటే ఎవరు?' అనే విషయాన్ని తర్కించారు. 'అహ్మద్‌నగర్‌ను పాలించిన ముస్లిం రాజులు (నేను వారిని ముస్లిం విదేశీయులు అనను) ఈ దేశానికి వచ్చి ఇక్కడే నివసించారు. స్థానిక పరిశ్రమలు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వారి మతం భిన్నమైనది కావచ్చు' అన్నారు తిలక్. జాతీయ అస్తిత్వాన్ని నిర్వచించడంలో మతపరమైన వ్యత్యాసాలకు ప్రాధాన్యం లేదన్నదే తిలక్ సునిశ్చిత విశ్వాసం. 'ఆ పరాయివాడు నా వలే దేవాలయానికి వచ్చి నేను ప్రార్థించే దేవుడిని ప్రార్థించకపోవచ్చు, నాతో పంక్తి భోజనం చేయకపోవచ్చు. అయితే ఇవన్నీ అల్ప విషయాలు' అని తిలక్ స్పష్టంగా అన్నారు. 'స్వరాజ్యం నా జన్మ హక్కు' అని ఉద్ఘోషించిన తిలక్ ఆ స్వరాజ్యంలో ఎవరు ఉంటారనే విషయాన్ని కూడా విస్పష్టంగా వివరించారు. చరిత్ర గురించిన ఇటువంటి సమ్మిళిత దృక్పథాన్నే ఇతర జాతీయోద్యమ నాయకులూ వ్యక్తం చేశారు. నేతాజీ సుభాష్ చంద్ర బోస్‌ను ప్రస్తుత పాలకులు అమితంగా గౌరవిస్తున్నారు. అంతకంటే ముఖ్యంగా ఆయన చారిత్రక అవగాహనను అర్థం చేసుకోవలసి ఉన్నది. భారతదేశ గతాన్ని గురించి బోస్ తన 'ది ఇండియన్ స్ట్రగుల్'లో భారతదేశానికి ముస్లింల ఆగమనం గురించి ఇలా రాశారు: 'ముస్లింల రాకతో ఒక కొత్త సంస్కృతీ సమన్వయం క్రమంగా రూపుదిద్దుకున్నది. హిందువుల మతాన్ని అంగీకరించకపోయినప్పటికీ ముస్లింలు ఈ సమాజంలో సంపూర్ణంగా కలిసి పోయారు. పరస్పర సహకారంతో కొత్త కళలు, సంస్కృతి ప్రభవించాయి. ఇవి పాత సంస్కృతీ రూపాలకు పూర్తిగా భిన్నమైనవి. అయినప్పటికీ అవి పరిపూర్ణంగా భారతీయమైనవి. వాస్తుకళ, చిత్రకళ, సంగీతంలో రెండు భిన్న సంస్కృతీ సంప్రదాయాల సమ్మేళనం పూర్తిగా ప్రతిబింబించింది'. అక్బర్ చక్రవర్తి గురించి సుభాష్ ఇలా రాశారు: 'భారతదేశాన్ని రాజకీయంగా సమైక్యం చేయడంలోనే కాకుండా సమన్వయ సంస్కృతిని సృష్టించడంలోనే అక్బర్ గొప్పదనం ఉన్నది. పాత సంస్కృతిని తిరస్కరించకుండానే కొత్త సంస్కృతిని సృష్టించడంలో ఆయన సఫలమయ్యారు. హిందూ-ముస్లింల సమన్వయ సహకారాల? ప్రాతిపదికన విశాల సామ్రాజ్య రాజ్యయంత్రాంగాన్ని ఆయన అభివృద్ధిపరిచారు'. మొగల్ సామ్రాజ్య పాలన హిందూ-ముస్లిం కులీనుల సహకారం ప్రాతిపదికగా జరిగిందన్నది స్పష్టం. ఇరువర్గాల మధ్య అప్పుడప్పుడూ విభేదాలు తలెత్తడం, ఘర్షణలు సంభవించడం జరిగి ఉండవచ్చుగానీ సామ్రాజ్య బాధ్యతలను వారు సమన్వయ సహకారాలతో నిర్వహించారు. చరిత్ర పాఠ్య గ్రంథాలను తిరిగి రాయడంలో మనం ఈ సత్యాన్ని ఏ మాత్రం ఉపేక్షించకూడదు. మతపరమైన దురభిప్రాయాలు చరిత్ర రచనను ప్రభావితం చేయకూడదు. అలా జరిగితే మన మహోన్నత గతాన్ని భావితరాలు వాస్తవికంగా తెలుసుకునే అవకాశాన్ని చెరిపేసినవారమవుతాం.

# నెహ్రూ మీద ఎందుకు ద్వేషం?

నిరాఘాటంగా సాగుతున్న ప్రయాణంలో ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పుడు, మానవ స్పందన సహజంగా రెండు రకాలుగా ఉంటుంది. తన గమనంలో ఏమన్నా పొరపాట్లు జరిగినందువల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయా అన్న ప్రశ్న వేసుకుని, ఆ పొరపాట్లను సరిదిద్దుకోవడం మొదటి రకం. అట్లా కాక, ఏ సమీక్షా లేకుండా, తన తీరుకు తానే జబ్బలు చరుచుకుని, చేస్తున్న తప్పులను మరింత ఉద్ధృతంగా చేస్తూ పోవడమే అవరోధాలను జయిస్తుందని అనుకోవడం రెండో రకం. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ నడక రెండో పద్ధతిలోనే సాగుతున్నట్టుంది. ఎదురుగాలి మొదలయిందని, ఇప్పటి దాకా అనుసరిస్తున్న సామాజిక, రాజకీయ విధానాలకు ప్రజలలో విముఖత వ్యక్తం అవుతున్నదన్న గ్రహింపు బిజెపిలో కనిపిస్తున్నది కానీ, అందుకు జరగవలసిన దిద్దుబాటు విషయంలోనే ఆ పార్టీ తప్పులో కాలు వేస్తున్నది. ఏ విధానాలైతే అసంతృప్తికి కారణమవుతున్నాయో వాటినే మరింత బలంగా అమలు చేయాలన్నది బిజెపి తీరుగా కనిపిస్తున్నది. వాటిలో ఒకటి మత విభజన ఆధారిత విధానాలు. ఉమ్మడి పౌరస్మృతి మీద వేగం పెంచాలన్న నిర్ణయం ఆ కోవలోకే వస్తుంది. ప్రతిపక్ష ప్రభుత్వాలపై వేధింపు మరొకటి, తమిళనాడు మంత్రి అసందర్భపు అరెస్టు ఇందుకు ఉదాహరణ. గాంధీ, నెహ్రూల మీద సైద్ధాంతిక వ్యతిరేకతను పదే పదే ప్రకటించడం ఇంకొకటి. తాజాగా, శుక్రవారం నాడు న్యూఢిల్లీలోని నెహ్రూ మ్యూజియం పేరు మార్చడం అందుకు దృష్టాంతం. నెహ్రూ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీని, ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీగా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. నెహ్రూ శిఖరాయమాన వ్యక్తిత్వం, ప్రతిష్ఠ చూసి నరేంద్రమోదీ ప్రభుత్వానికి కంటగింపుగా ఉన్నదని, అందుకే ఈ మార్పు అని కాంగ్రెస్ విమర్శిస్తున్నది. నెహ్రూ తప్ప తక్కిన ప్రధానులకు గౌరవం అక్కరలేదా, కాంగ్రెస్‌కే చెందిన లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిర, రాజీవ్, నరసింహారావు, మన్మోహన్ సింగ్.. వీరందరినీ కలుపుకుని ప్రధానమంత్రి సంగ్రహాలయ అని పెడితే తప్పేమిటి అని బిజెపి ఎదురు ప్రశ్నిస్తోంది. పూర్వ ప్రధానుల మీద గౌరవం లేనిది మోదీ ప్రభుత్వానికే, 2014 కంటె ముందు అంతా శూన్యమని చేసే వాదనల ప్రకారం అటల్ బిహారీ వాజపేయిని కూడా మీరు తీసిపారేస్తున్నట్టే కదా అని కాంగ్రెస్ మరో బాణం వేస్తుంది. ప్రశ్నలూ సమాధానాలూ ఏమైనా, ఇందులో కీలకం మాత్రం చరిత్ర మీద రెండు పక్షాల యుద్ధమే. ముఖ్యంగా ఆధునిక భారత చరిత్ర గురించిన రెండు కోవల పోరాటం ఇది. జవహర్‌లాల్ నెహ్రూ భారత జాతీయోద్యమంలోని ఉదారవాద, ప్రగతిశీల, ఆధునిక స్రవంతికి ప్రతినిధిగా గుర్తింపు పొందారు. గాంధీతో ఉన్న సాన్నిహిత్యం కానీ, ప్రపంచ, భారత చరిత్రలపై అధ్యయనం కానీ, నవ భారత గమనానికి అందించిన విశిష్టమైన మార్గం కానీ నెహ్రూకు సమకాలంలోను, తరువాతా కూడా గౌరవకారకాలుగా ఉన్నాయి. బహుశా, ఆ ప్రతిష్ఠే, ఆయన వంశీకులు దీర్ఘకాలం పాలకులుగా కొనసాగడానికి కారణమై ఉండవచ్చు. భారతీయ జనతాపార్టీ, దాని పూర్వ రూపాలతో సహా, విశ్వసించే రాజకీయ, సామాజిక వైఖరులు, గాంధీ-నెహ్రూ మార్గానికి భిన్నమైనవి. ఆర్థికం, విదేశాంగం వంటి అంశాలను పక్కన పెడితే, భారతీయ సమాజం అంతర్గతంగా మెలగవలసిన పద్ధతులు, వాటికి ప్రాతిపదికలుగా ఉండే విలువలు రెండు శిబిరాలలోను పరస్పర వ్యతిరేకమైనవి. ఈ ఘర్షణ 2014 తరువాత తీవ్రమైంది. తాము విశ్వసించే పద్ధతిలోకి భారతీయ సమాజాన్ని, పాలనా విధానాలను, గత వర్తమాన చరిత్రలను మార్చివేయడానికి బిజెపి ప్రభుత్వం శతవిధాల ప్రయత్నం చేస్తున్నది.

అందులో భాగమే, నెహ్రూ మ్యూజియం పేరు నుంచి నెహ్రూ పేరును తీసేయడం. వ్యక్తిగా నెహ్రూను, మోదీని ఎవరూ పోల్చి చర్చిస్తారని అనుకోలేము. అందరు భారత ప్రధానులలోను తనకే ఎక్కువ జనాదరణ ఉన్నదని, ఏవేవో సర్వేల ఆధారంతో, మోదీ గర్వపడతారేమో తప్ప, తాను నెహ్రూను మించిన మేధావినని కానీ, రాజనీతిజ్ఞుడినని కానీ భావిస్తారని అనుకోలేము. నెహ్రూ సామరస్య, లౌకిక విధానాలు మోదీకి నచ్చకపోయి ఉండవచ్చు, విభజనవాద, మెజారిటీవాద విధానాలకే మొగ్గు ఉండవచ్చు. అయితే, వ్యక్తిగతమూ తారతమ్య పరీక్షా కాని ఈ స్పర్థ దేని గురించి? నెహ్రూను తొలగించడం ద్వారా ఆధునిక భారత చరిత్రను పూర్తిగా పునర్ వ్యాఖ్యానించడం ఉద్దేశ్యం కావచ్చు. ఎంత బలహీనపడినా కాంగ్రెసే బిజెపికి ప్రధాన జాతీయ ప్రత్యర్థిగా ఉంటున్నది, కానీ, కాంగ్రెస్ నాయకులెవరూ మోదీకి తగ్గ బలశాలురుగా లేరు. అందుకని, గతంలోని మహా నాయకుడితో వర్తమానంలో యుద్ధం చేయడం కాంగ్రెస్‌ను మూలాల నుంచి అనాథను చేయడానికి ఉపయోగపడుతుందని భావించడం కావచ్చు. ఏదో మఠం వారు కానుకగా ఇచ్చిన చేతికర్రను మ్యూజియంలో పెట్టి అపచారం చేశారని చెబుతూ, ఏకంగా దాన్ని రాజదండం చేసి పార్లమెంటు నట్టింట్లో ప్రతిష్ఠింపజేశారు. నెహ్రూకూ నేటికీ నడుమ ఉన్న చరిత్రను అంతా మాయం చేయడం, నెహ్రూ చేసిన తప్పులను తాము సరిదిద్దుతున్నామని చెప్పడం సెంగోల్ ఉదంతం సాధించిన ఫలితం. పేర్ల తుడిచివేత, కాంగ్రెస్ వంశ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి, ఒక నాజూకు, ఆధునిక, విలాస నాయకుడికి లభిస్తున్న అప్రియ గౌరవాన్ని, ఒక కఠినమైన, సంప్రదాయ, జాతీయవాది ద్వారా దిద్దుబాటు చేయించడానికి ఉద్దేశించినది కావచ్చు.

## శిక్షణ తరగతులు ఉపయోగపడతాయి

**ఐగ్రో పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్**




పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 18 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా నరసరావుపేటలోని ఐగ్రో అంతర్జాతీయ పాఠశాలలో విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు సెంట్రల్ బోర్డ్ అఫ్ సెకండరి ఎడ్యుకేషన్ వారి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సి ఆధ్వర్యంలో 'ఎక్స్పిరిఎన్షియల్ లెర్నింగ్ ఫర్ టీచర్స్' అనే అంశం మీద శుక్ర,శనివారాల్లో రెండు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్ మాట్లాడుతూ సి.బీ.ఎస్.ఇ. కి అనుబంధంగా నడిచే పాఠశాలలో పని చేసే టీచర్లు అందరూ తప్పనిసరిగా ప్రతి సంవత్సరం కనీసం 50 గంటల శిక్షణ పొందవలసి ఉంటుందనీ, అందులో భాగంగా ఈ రెండురోజుల శిక్షణా తరగతులను నిర్వహించామన్నారు. అమెరికా దేశం నుండి పర్చువల్ మీటింగ్ ద్వారా పాఠశాల వైస్ చైర్మన్ పల్లబోతుల మురళి బాబు హాజరై ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమంలో అన్ని సబ్జెక్టులను బోధించే టీచర్లు రెండురోజుల శిక్షణను పొందారన్నారు. అలాగె ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. రిసోర్స్ పర్సన్స్ గా శిక్షణా ఇచ్చిన ఏలూరు సి.ఆర్.రెడ్డి. పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి పి.సాయి కుమారి శంకర్ మాట్లాడుతూ పిల్లలు బట్టీ విధానంలో కాకుండా అనుభవ పూర్వకంగా వివిధ విషయాలను నేర్చుకునే విధంగా బోధన చేసేందుకు, ఇలాంటి శిక్షణ టీచర్లకు ఉపకరిస్తుందన్నారు.రిసోర్స్ పర్సన్స్ గా శిక్షణ ఇచ్చిన తాడేపల్లిగూడెం లోటస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.ఉమా శ్రీనివాస్ మాట్లాడుతూ సి.బి.ఎస్.ఇ బోర్డు వారి సూచన మేరకు ఎక్స్పిరియన్షల్ లెర్నింగ్ అనే కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం రెండు రోజులు పాటు ఐగ్రో పాఠశాలలో నిర్వహించిన పాఠశాల యజమాన్యానికి, బోర్డు వారికి అభినందనలు తెలిపారు.

## అక్రమ కేసులకు భయపడేది లేదు: మాజీమంత్రి కొత్తపల్లి



నరసాపురం, జూన్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజుకు దమ్ము, ధైర్యం ఉంటే తనను రాజకీయంగా ఎదుర్కోవాలని తనపై అక్రమ కేసులు బనాయించి భయపెట్టాలని చూస్తే ఎంత మాత్రం భయపడేది లేదని తనపై ఎన్ని అక్రమ కేసులు బనాయించినా ఎదుర్కొనే ధైర్యం, దమ్ము తనకు ఉన్నాయని మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు సవాల్ విసిరారు. ఆదివారం తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్ 2వ తేదీన తాను అభిమానుల కోరిక మేరకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నానని దీనిపై ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఒత్తిడి మేరకు ఇప్పుడు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి తనకు నోటీసులు అందజేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తాను రాజకీయాలలో మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్యేగా ఏ హోదాలో ఉన్నా గత 30 ఏళ్లుగా చిరంజీవి, పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలకు హాజరవుతున్నానని అదేవిధంగా గత సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు, అదే రోజున వైయస్సార్ వర్ధంతి కార్యక్రమాలలో పాల్గొనగా ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఒత్తిడి మేరకు పవన్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నందుకు, జిల్లాకేంద్రం కోసం పోరాటం చేసినందుకు గాను తనపై పోలీసులు కేసులు నమోదు చేయడం హాస్యాస్పదమని ఆయన అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పక్క జిల్లాలో వారాహి యాత్రను చేపట్టి ఈనెల 24వ తేదీన నరసాపురం రానున్న నేపథ్యంలో ఆయనకు వస్తున్న విశేష ప్రజాదరణను చూసి వణుకు పుట్టిన ఎమ్మెల్యే ముదునూరి తమతో పాటు పవన్ అభిమానులపై అక్రమ కేసులు బనాయించి వారాహి యాత్రను అడ్డుకునేందుకు కుట్ర పన్నారని ముదునూరికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే వారాహి యాత్రను అడ్డుకొని చూడాలని ఆయన సవాల్ విసిరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముదునూరితో సహా ఏ పార్టీ నేతలు యాత్రలు చేపట్టినా తాను మద్దతు ఇస్తానని తన చేతకానితనంతో జిల్లా కేంద్రాన్ని, మెడికల్ కళాశాలను ఇతర ప్రాంతాలకు తరలించిన ఎమ్మెల్యే ముదునూరికి నియోజకవర్గం పట్ల చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధి చేసి చూపాలని అంతేకానీ అక్రమ కేసులు బనాయించి తమని అడ్డుకోవాలని ప్రయత్నిస్తే సహించేది లేదని కొత్తపల్లి హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్, పెద్ద సంఖ్యలో కొత్తపల్లి అనుచరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజానికి ఆదర్శం తిరుపతమ్మ



తోట్లవల్లూరు: బహుజన విముక్తికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో సామాజిక రాజకీయ ఉద్యమాల్లో చురుగ్గా పనిచేసే బిడ్డలను సమాజానికి అందించిన తిరుపతమ్మ లాంటి తల్లులు బహుజన సమాజానికి ఆదర్శమని పి.వి.రావు మాల మహానాడు ఉమ్మడి కృష్ణ జిల్లా అధ్యక్షులు గోగులమూడి రాజు కొనియాడారు. పి.వి.రామాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి వర్రె చిట్టిబాబు తల్లి స్వర్గీయ వర్రె తిరుపతమ్మ సంస్కరణ సభ ఆదివారం మండలంలోని బొడ్డపాడు లో జరిగింది. ఈ సభలో దళిత సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు మాతూరి చంద్రశేఖర్, మాల మహానాడు జిల్లా నాయకులు గంజి రాజ్ కుమార్, కోమవరపు ప్రసాద్, సరిహద్దు ఆంథోని, మారుమూడి రాంబాబు, బేతాళ అజయ్ బాబు, కొత్తూరు ప్రకాష్, బుజ్జి బాబు, ఎస్ రత్నం తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## ఇండోర్ స్టేడియాన్ని మండలంలో నిర్మించేలా కృషి చేద్దాం..

**జాస్మిన్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ బత్తిన రామకృష్ణ**



గోకవరం ప్రజా పాలన జూన్ 18: గోకవరం లో ఇండోర్ స్టేడియాన్ని నిర్మాణం కోసం పార్టీ లకు అతీతంగా ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలి: జాస్మిన్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ బత్తిన రామకృష్ణ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఒక ఇండోర్ స్టేడియాన్ని నిర్మించాలని ఒక కొత్త ఆలోచనతో నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిసిందని ఆ ఇండోర్ స్టేడియాన్ని ఏజెన్సీ ముఖద్వారం మండల కేంద్రమైన గోకవరంలో నిర్మాణానికి మండలంలో ఉన్నటువంటి అధికార, ప్రతిపక్ష నాయకులతో పాటు వివిధ సంఘాల వాళ్లకు, అధికారులు, మండల ప్రజలు ప్రయత్నాలు చేయాలని జాస్మిన్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ బత్తిన రామకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం గోకవరం మండలం రంపయర్రంపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గోకవరంలో డిగ్రీ కాలేజ్ మంజూరు అయిందని స్థల సేకరణ కోసం తిరుగుతున్నామంటూ ప్రజాప్రతినిధులు ప్రజలను మభ్యపెట్టి ఆఖరి సమయంలో జగ్గంపేట కు డిగ్రీ కాలేజ్ తీసుకుపోయిన సంఘటన గోకవరం మండలం ప్రజల కళ్ళ ముందు ఉందన్నారు. అటువంటి పరిస్థితి రాకుండా ఇండోర్ స్టేడియాన్ని మండల కేంద్రమైన గోకవరంలో నిర్మాణం చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రామకృష్ణ కోరారు. మండల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధికార పార్టీ నాయకులు శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు సహకారంతో ఇండోర్ స్టేడియాన్ని ఏర్పాటు చేయడం కోసం ప్రయత్నం చేయాలన్నారు. ఇప్పటికే మండల కేంద్రమైన గోకవరంలో చుట్టూ పక్కల దేవిపట్నం మండలానికి చెందిన అనేక గ్రామాల ప్రజలు వచ్చి నివాసం ఉంటున్నారని ఇండోర్ స్టేడియం నిర్మాణం జరిగితే గోకవరం మండలానికి క్రీడారంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కూడా వచ్చే విధంగా క్రీడాకారులు తయారవుతారని జాస్మిన్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ బత్తిన రామకృష్ణ తెలిపారు

## తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య





జగ్గయ్యపేట జూన్ 18 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లో అమ్మానీ కాలేజ్ లో జగ్గయ్యపేట మండల తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారా వు మరియు పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ మై నేని రాధాకృష్ణ ఆధ్వర్యంల పట్టణ మండల నాయ కులు,కార్యకర్తలతో భవిష్యత్తుకు గ్యారంటీ ఇనస్తా చ ర్చా వేదిక కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా టిడిపి శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారుఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారంటీ పథకాలు యువతకు, మహిళకు, రైతుకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సంక్షేమం అభివృద్ధి స మానంగా చూస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే ఈనాటి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం నవరత్నాల పేరుతో న వ మోసాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ మళ్లీ అధికారం కైవసం చేసుకోవాలని కుటీలకు ప్రయత్నం చేస్తూ ఉన్నది. దీన్ని తిప్పికొడుతూ గ్రామ పట్టణ నాయకత్వాలు గ్రామాలలో విస్తృతంగా మన మేనిఫెస్టో ని ప్రజలకు తెలిసివిధంగా ప్రచారం నిర్వహించాలని గ్రామ సమన్వయ కమిటీలు వేసుకొని, అందుకు ప్ర ణాళిక బద్ధంగా కార్యకర్తలు, నాయకులు, పనిచేయా లని కోరి ఉన్నారు . ఓటర్ వెరిఫికేషన్ ఎప్పటికప్పు డు బూత్ కమిటీ కన్వీనర్లు పరిశీలన చేస్తూ దొంగ ఓట్లు చేరకుండా చూడాలని, తెలుగుదేశం పార్టీ ఓట ర్లను తొలగించడానికి చేసే ప్రయత్నాలను ఎప్పటిక ప్పుడు గమనించాలని, తొలగించిన వారి ఓట్లను వెం టనే ఫామ్.6 అప్లై చేయాలని కోరినారు. నియోజకవ ర్గంలోనే కాకుండా రాష్ట్రంలో ఇసుక మాఫియా, మట్టి మాఫియాలు చెలరేగి విచ్చలవిడిగా దోచుకుంటున్నా రని కనీసం ప్రభుత్వ యంత్రాంగం తమ కర్తవ్యాలను కూడా నిర్వహించలేకుండా నిర్వీర్యం అయిపోయా రని, ప్రతిపక్ష నాయకులుగా మేము ఎన్నిసార్లు అడ్డ గించినను అక్రమ రవాణాను నిర్బంధించిన కూడా నా మ మాత్రం కేసులతో సరిపెట్టేవారిని తెలిపారుఈ కా ర్యక్రమంలోశ్రీరాంసుబ్బారావు, యనాల.గోపి, గద్దం.ఎసుబాబు,గింజూపల్లి.రమేష్,కొల్లి.మార్షల్ స్టాలిన్, షే క్.సత్తార్,సయ్యద్., నాయిని రజిని, షేక్ మదార్ తది తరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి యోగ సాధన పునాదిరాయి కృష్ణాజిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ తోట బాలాజీ




మచిలీపట్నం జూన్ 18: ప్రజాపాలన : అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ యోగ సభ ఆధ్వర్యంలో మచిలీపట్నంలో ఆదివారం ఉదయం ర్యాలీ మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణా జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ తోట బాలాజీ , మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, అర్బన్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు బొర్రా విఠల్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ తోట బాలాజీలి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ,యోగా, నడక, వంటి ,ప్రాథమిక సూత్రాన్ని పాటించాలని అన్నారు. యోగా కు అత్యంత ప్రాధాన్యత ఉందని, అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా జరుగుతుందని ఆయన తెలియజేశారు. యోగా సాధకులు అందరూ కరోనా వంటి క్లిష్ట సమయాల్లో సంపూర్ణ ఆరోగ్యం గా ఉన్నారు అని తెలియజేశారు. యోగా వలన శరీర సౌష్టవం మరియు మానసిక ఆరోగ్యం ఉంటుందని అన్నారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ తెల్లవారుజామున జరిగే యోగా ప్రక్రియ వలన మానసిక ప్రశాంతతకు , సరైన జీవన విధానానికి బాటవుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ యోగ సభ ఆధ్వర్యంలో మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన నాలుగు యోగా కేంద్రాలు చక్కగా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. అర్బన్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు బొర్రా విఠల్ మాట్లాడుతూ నేటి తల్లిదండ్రులు పిల్లలను ఏసీ గదులకు పరిమితం చేయటం వలన చిన్న వయసులోనే గుండె పోట్లు రావడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడే విధానాన్ని పెంచుకోవాలని, యోగాను దైనందిక జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ యోగ సభ అధ్యక్షులు పల్లపోతు కృష్ణ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి లో యోగా ప్రాముఖ్యతను మన ప్రధాని మోడీ వివరించినందున యోగా కు అంతర్జాతీయ ప్రాముఖ్యత వచ్చిందని, యోగా చేస్తే మన ఆరోగ్యం మన చేతుల్లో వుంటుందన్నారు .యోగా గురువులు ఘంటసాల గురునాథ బాబు, యోగా విధి విధానాలు, ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు , మద్దాల చింతయ్య,రామిశెట్టి దుర్గాప్రసాద్ , ముదిగొండ శాస్త్రి,తమ్మన సూర్య నారాయణ, పలువురు యోగ సాధకులు పాల్గొన్నారు. జిల్లా రెడ్ క్రాస్ కార్యాలయం నుండి పరాస్ పేట,లక్ష్మీ టాకీస్ సెంటర్,బస్టాండ్ , కోనేరు సెంటర్ , గొడుగుపేట శంకరమఠం యోగాశ్రమం మీదుగా చింతగుంట పాలెం యోగాశ్రమం వరకు యోగా ర్యాలీని నిర్వహించారు.

## వైఎస్సార్‌సీపీ నేత ఉప్పాల రామ్‌ప్రసాద్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన వైఎస్ జగన్



పెడన జూన్ 18: ప్రజాపాలన :కొద్ది రోజుల గా అనారోగ్యం గా బాధపడుతున్న వైఎస్సార్‌సీపీ నేత ఉప్పాల రామ్‌ప్రసాద్ నిన్న రాత్రి కన్నుమూశారు. కాగా ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించడానికి పలువురు నాయకులు లతో పాటుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కూడా వచ్చి ఉప్పాల రామ్‌ప్రసాద్ భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జూన్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) : కష్టాలు వచ్చినప్పుడు వాటిని ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని రెండవ వార్డులో ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జయవర్ధన ఫర్నిచర్ షాపు అగ్నికి ఆహుతి అయింది. సుమారు 40 లక్షల వరకు నష్టం జరిగింది.ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సంఘటన స్థలానికి వెళ్లి బాధిత కుటుంబం ఉంగరాల రాజు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కష్టాలు వచ్చినప్పుడు మనో ధైర్యంతో ముందుకు వెళ్లాలని ఖచ్చితంగా ఆభగవంతుడు ఏదో ఒక రూపంలో మీ కుటుంబానికి దీనికి రెట్టింపు మేలు చేస్తాడని ధైర్యంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బాధితుడు రాజు కుటుంబానికి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వ్యక్తిగతంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ పాలవెల్లిమంగ, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, సమతం తాతాజీ, సుంకర చిన్న, మద్దాల రమణ, మద్దాల సత్యనారాయణ,అల్లూరి రామకృష్ణ చౌదరి, ముత్యాల అంజి, కోయ మణి, శీలం రోహిత్, రామిశెట్టి జయసూర్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాద బాధితులకు పొత్తూరి పరామర్శ

నరసాపురం, జూన్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) :విద్యుత్ హై వోల్టేజీ కారణంగా షార్ట్ సర్క్యూట్ జరిగి గృహోపకరణాలు కోల్పోయిన పలువురు బాధితులను నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి



రామరాజు ఆదివారం పరామర్శించారు. ఆదివారం తెల్లవారుజామున స్థానిక 11వ వార్డులోని ఆకుల నరసింహమూర్తి వీధి, ద్వారావారి వీధి, వెలమపేటలలో విద్యుత్ హై వోల్టేజ్ కారణంగా పలు గృహాలలో అగ్ని ప్రమాదాలు సంభవించి ఏసీలు, ఫ్రిజ్జులు, ఫ్యాన్లు దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న నియోజవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు బాధితులను పరామర్శించి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సమస్యను విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ ద్వారా వివరించి తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, పార్టీ నాయకులు తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, తాడివాడ రమేష్ బాబు, ఎండి మౌలాలి, జక్కం బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆహ్లాదం.. ఆరోగ్యం..


**ప్రతి ఒక్కరూ యోగా సాధన అలవరుచుకోవాలి**

విజయవాడ: మానసిక ఆహ్లాదంతో పాటు, శారీరక ఆరోగ్యానికి యోగా తోడ్పడుతుందని ఫెర్టికేర్ ఐవీఎఫ్ సెంటర్ ఆపరేషన్స్ ఏజీఎం అనూష ముదుండి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నగరంలోని ఫెర్టికేర్ నందు యోగా-జుంబా ఈవెంట్ నిర్వహించారు. ఉమెన్స్ డెంటల్ కౌన్సిల్, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ కోస్టల్ ఏపీ



బ్రాంచ్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ యోగా, జుంబా వంటి వాటిని సాధన చేయాలన్నారు. మానసిక ఒత్తిడిని అధిగమించి జీవితంలో విజయం సాధించేందుకు యోగా, జుంబా చక్కగా ఉపయోగపడతాయని చెప్పారు. ఫెర్టికేర్ క్లినికల్ హెడ్ డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ, యోగా, జుంబా సాధన చేయడం ద్వారా గర్భిణీలకు సుఖ ప్రసవం జరుగుతుందని తెలిపారు. యోగా, జుంబాలను దైనందిన జీవనంలో భాగంగా మార్చుకోవడం ద్వారా ఆహ్లాదకరమైన, ఆరోగ్యదాయకమైన జీవనం గడపవచ్చని డాక్టర్ ప్రత్యూష సూచించారు. ఈ కార్యక్రమంలో ఐడీఎ కోస్టల్ ఏపీ ప్రెసిడెంట్ డాక్టర్ టి. గోవర్ధన్, సెక్రటరీ డాక్టర్ రామ్ సునీల్, డబ్ల్యూడీసీ కోస్టల్ ఏపీ ప్రతినిధి డాక్టర్ సీమ తదితరులు పాల్గొన్నారు.

## రన్వీర్ సింగ్ తో సీగ్రామ్స్ రాయల్ స్టాగ్ లివ్ ఇట్ లార్జ్ క్యాంపెయిన్




విజయవాడ,ప్రజా పాలన ప్రతినిధి: కొత్త లివ్ ఇట్ లార్జ్ క్యాంపెయిన్ను విడుదల చేయటంతో సీగ్రామ్స్ రాయల్ స్టాగ్ బ్రాండ్ ఒక మార్పు దిశలో ప్రస్థానాన్ని ప్రారంభించటంతో, ఈ ఏడాది ఒక మైలురాయికి సూచిక. విజయానికి మార్గాలను పునర్నిర్వచించే నేటి తరం, జనరేషన్ లార్జ్ యొక్క స్ఫూర్తి, ప్రవర్తనకు ఈ క్యాంపెయిన్ రూపాన్నిస్తుంది. ప్రభావవంతమైన ఈ కొత్త క్యాంపెయిన్లో బాలీవుడ్ పవర్ హౌస్, సూపర్ స్టార్ రన్వీర్ సింగ్ కనిపిస్తారు. రన్వీర్ నేడు దేశంలో అతి పెద్ద స్టార్లలో ఒకరు కావటం మాత్రమే కాక, తన సమకాలీన ఉత్తమ నటుల్లో ఒకరు. బ్రాండ్ యొక్క క్యాంపెయిన్ తీరుకు ఉదాహరణనిస్తూ, "మాకు అంతా కావాలి, మాకు ఈ రోజే కావాలి. మేము జనరేషన్ లార్జ్!" ఆవిర్భవించిన రాయల్ స్టాగ్స్ కొత్త సిద్ధాంతాన్ని కూడా రన్వీర్ చక్కగా చూపారు.

# ఫాదర్స్ డే రోజు కూడా ప్రజా సంక్షేమమే..

## ఫాదర్స్ డే రోజు కూడా కొనసాగిన పర్యటనలు

## గడపగడపకు మన ప్రభుత్వం, ఆత్మీయ సదస్సు కార్యక్రమాలలో వైసిపి ఇంచార్జి



చీరాల, జూన్ 18, ప్రజాపాలన : హ్యాపీ ఫాదర్స్ డే నాన్న.., ఈ రోజు అన్నా మాతో ఉంటావా నాన్న.., ప్లీజ్ డాడీ అంటూ ఇరువురు ముచ్చట గొలిపే మహాలక్ష్మి ల వినతి., లేదు బంగారు కొండలు అంటూ ఓ యువ నేత, తన కుమార్తెలకు నచ్చుజెప్పి, ఫాదర్స్ డే రోజు కూ డా ప్రజా సంక్షేమమే లక్ష్యం గా, వైసీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందజేసేందుకై పర్యటించారు. ఆ యువనేత మరెవరో కాదు.., వైయుస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు. ఏ మార్చేం దుకు ఎన్నికల సమయం కాదు. మభ్య పెట్టే మాటలు చెప్పాల్సి న అవసరమూ లేదు. వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కటి, ప్రతి ఇంటికి, అర్హులైన ప్రతి ఒక్కరికి, అందించాలనే తపన, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, ప్రాణంగా ప్రేమించే మహాలక్ష్ములకన్నా మిన్నగా, చీరాల నియోజకవర్గం తన కుటుంబం అంటూ, ప్రజలే తన కుటుంబ సభ్యులుగా, వారితో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుంటూ, అవకాశం ఉన్నంతవరకు అక్కడికక్కడే పరిష్కరిస్తూ, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని, ఫాదర్స్ డే రోజు కూడా కొనసాగిస్తున్న తీరు స్ఫూర్తిదాయకం. చేనేత ముఖ్య నాయకులతో ఆత్మీయ సదస్సు, వేటపాలెం మండలం పాపాయిపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్య క్రమాల నిర్వహణతో వైసీపీ ఇన్చార్జి వెంకటేష్ అలుపెరగకుండా పర్యటిస్తూ, ప్రజల మెప్పు పొందుతున్నారు.

**చేనేత ముఖ్య నాయకులతో ఆత్మీయ సదస్సు**

చీరాల మున్సిపల్ పరిధిలోని, కోర్టు రోడ్డులో (డిఎస్ఆర్) దా మర్ల శివ సాంబయ్య డైయింగ్ యూనిట్ ప్రాంగణంలో ఏర్పా టు చేసిన, చీరా ల మండలం ఈపూరుపాలెం గ్రామపంచా యతీ పరిధిలోని, చేనేత సామా జిక వర్గ ముఖ్య నాయకుల ఆత్మీయ సదస్సులో, చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కరణం వెంకటేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో గుంజారి వెంకటేశ్వర్లు, ఆకు రాతి రామ కోటేశ్వరరావు, కూరపాటి నరసింహారావు, కాజా వెంకటేశ్వర్లు, గట్టు చెన్న కేశవులు, గట్టు శ్రీను, అద్దే వల్లి కృష్ణ, జంజనం ఆంజనేయు లు, బండారు బాల నాగేశ్వర రావు, పులివి నాగేశ్వరరావు, ఉప్పల చలపతి, ఆకురాతి వర్మ,గోలి జగదీష్, తోకల అనిల్, గోలి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

**పాపాయిపాలెంలో గడవ గడవకి మన ప్రభుత్వ కార్యక్రమం**

ప్రజా సంక్షేమం వైసిపి ప్రభుత్వంలోనే సాధ్యమని, మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ వస్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందిఅని, వైసిపి ఇన్చార్జ్ కర ణం వెంకటేష్ బాబు అన్నారు. చీరాల నియోజకవర్గ పరిధి లోని, వేటపాలెం మండలం పాపాయిపాలెం గ్రామంలో, గడపగడపకి మన ప్రభు త్వ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ సంక్షేమపథకాలు అందరికీ అందుతున్నాయా లేదో అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చిన్నపాటి సమ స్య లేమైనా ఉంటే, ప్రజలను అడిగి తెలుసుకుని, అధికారులకు చెప్పి అక్కడి కక్కడే పరిష్క రించేలా చర్యలు చేపట్టారు. వైసీపీ ప్రభుత్వ సంక్షే మ పథకాలు, సాధించిన ప్రగతి, అందిస్తున్న సంక్షేమ కార్యక్ర మాలు భవిష్యత్తు కార్యాచరణ ను గడపగడపకు వెళ్లి వివరిం చి, కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీ ఓ శర్మ, ఏపీఎం శ్రీనివాసులు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, పి ఎ సి ఎస్ అధ్యక్షులు బోయిన కేశవులు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, ఆర్ బి కె ఛైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, జిల్లా వ్యవసా య సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, పులి హరికృష్ణ, పులి శ్రీనివాసరావు, పులి బుజ్జి, మాజీ సర్పంచ్ పులి వెంకటేశ్వర్లు, బొమ్మిడి నాగరాజు, మల్లవరపు హనుమంతు, ఆతిన సురేష్, పులి తిరుపతిరావు, సూరగాని పిచ్చయ్య గౌడ్,ఆతిన నాగార్జున,గవిని శ్రీనివాసరావు, ఆతి న కృష్ణమూర్తి,కటు బోయిన శివ రామయ్య,పిట్టు శ్రీనివాసరావు, పులి వెంకట్రావు, కర్నేటి వెంకట ప్రసాద్, ఎరిపిల్లి రమణ, బుర్ల సాంబశివ రావు, గొలకారం సాంబశివరావు, అబ్రహం, మచ్చా సువార్త, ఆవుల అశోక్, గడ్డం శ్రీను, చావలి వాసు, బుర్ల శివ, మించాల సాంబశివ రావు, మల్లెల లలిత రాజశేఖర్, సెక్రెటరీ పూర్ణిమ, మునిసిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, సచివాలయ సిబ్బంది, వాలంటీ ర్లు, డి ఆర్ డి ఏ సిబ్బంది, జగనన్న అభిమానులు, కరణం అభి మానులు తదితరులు పాల్గొన్నారు.

## కాళీ నోరు అదపులో పెట్టుకోకపోతే నెహ్రూచౌక్‌లోనే నీకు బుద్ధి చెపుతాం: టిడిపి నాయకులు



గుడివాడ : వైసీపీ నాయకుడు మెరుగుమాల కాళీ నోరు అదుపులో పెట్టుకోకపోతే నీ బ్రతుకును నెహ్రూచౌక్‌లో గుడ్డలు ఉడదీసీ ఉరేగిస్తామాని టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొడాలి రామరాజు, విభిన్న ప్రతిభవంతుల రాష్ట్ర అధికార ప్రతినిధి మజ్జాడ నాగరాజు, సీనీయర్ నాయకుడు పంద్రాజు సాంబశివరావు, నెరుసు కాశీ, మెరుగుమాల బ్రహ్మయ్య, విజయ్‌లు హెచ్చారించారు. ఆదివారం వైసీపీ నాయకుడు మెరుగుమాల కాళీ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుపై అనుచిత వాఖ్యలకు టిడిపి నాయకులు ఘాటుగా విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రోకరు పనులు చేసుకుంటు పేకాట, గంజాయి, కబ్జాలు చేసుకునే నీవు దళితులను అందుపెట్టుకుని కోట్లకు పడగలేతవన్నారు. నీవు పందితో సమానం అన్నారు. కొడాలి నాని మేప్పు కోసం రావిని విమర్శిస్తే నీకు పాత గతే పడుతందన్నారు. నీ సంగతి గుడివాడలో ప్రతి ఒక్కరికి తెలసు, నీ బడాయి ఇంక కొంత కాలం మాత్రమేనన్ని గుర్తుపెట్టుకోవలన్నారు. కొడాలి నానిని ఓరేయి అనే దమ్ము ఉన్న నాయకుడు రావి వెంకటేశ్వరరావుకే ఉందన్నారు. నీవు రావి కుటంబీకులను కూడ విమర్శిస్తున్నావు, అంటే నీ పతనం ప్రారంభమైందని గుర్తుపెట్టుకోవలన్నారు. నీ వెంట ఉండే దళితులే నీకు బుద్ధిచెబుతారని గుర్తుపెట్టుకోవలని ఘూటు పదజాలలతో విమర్శించారు. 2024లో రావి వెంకటేశ్వరరావు చేతిలో కొడాలి ఓటమి తప్పదని, అపుడు నీలాంటి ఎగింలి మెతుకులు కూడ దోరకవాని గుర్తుపెట్టుకోవలని, నీకు దమ్ముంటే మాతో పెట్టుకోవలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో వసంతవాడ దుర్గారావు, మద్దాల ఇసాక్, కంచర్ల సుధాకార్, జబీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్ ఢీకోని గుర్తు తెలియని వ్యక్తి మృతి



గుడివాడ : రైల్ ఢీ కోని గుర్తు తెలియని వ్యక్తి అదివారం మృతి చెందినట్లు రైలే హెడ్ కానిస్టేబులు శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 40 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి గుడివాడ రైల్వే స్టేషన్ సమీపలో ట్రాక్ దాటుతుండగా ప్రమాదవశాత్తు గూడ్స్ ట్రైన్ ఢీకొని మృతి చెందడం జరిగిందన్నారు. మృతుడి ఆచూకీ తెలిసినవారు గుడివాడ రైల్వేస్టేషన్‌లో సమాచరం అందించాలని కోరారు.

## భవిష్యత్తు గ్యారెంటీపై 20 నుండి టిడిపి బస్సు యాత్ర..: టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, జూన్ 18, ప్రజాపాలన : ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ, తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మినీ మేని ఫెస్టో ను, ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, బాపట్ల పార్లమెంటు పరిధిలో, బస్సు యాత్రను చేపడుతున్నట్లు, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు, ఈనెల 20 నుండి 25 వ తేదీ వరకు, బాపట్ల పార్లమెంటు పరిధిలోని, ఐదు నియోజకవర్గాల్లో, భవిష్యత్ గ్యారెంటీ బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు, ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ఈనెల 20న బాపట్లలో, 21న చీరాలలో, 22న పర్చూరులో, 23న సంతనూతలపాడు లో, 24న అద్దంకి నియోజకవర్గంలో, ఈ బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అసమర్ధ, అరాచక పాలన పై, ప్రజలను చైతన్యం చేసేందుకు, తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న మినీ మేనిఫెస్టోను, ప్రజలకు వివరించేందుకు, బస్సు యాత్ర ను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు రాష్ట్ర కమిటీ సభ్యులు, పోలిట్ బ్యూరో సభ్యులు 30 మందితో కలసి, నియోజకవర్గ ఇన్చార్జిలు ఈ బస్సు యాత్రలో పాల్గొంటారని తెలిపారు. ఈ బస్సు యాత్రను జయప్రదం చేయాలని, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు, తెలుగుదేశం పార్టీ అభిమాను లకు పిలుపునిచ్చారు. అసమర్ధ ప్రభుత్వాన్ని గద్దెదింపటమే లక్ష్యంగా, సాగే బస్సుయాత్రలో మేధావులు, ప్రజాస్వామిక వాదులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**బస్సు యాత్ర ఏర్పాట్లను పరిశీలించిన నేతలు**

ఈనెల 22న పర్చూరు నియోజకవర్గం లో జరిగే, భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్ర ఏర్పాట్లను, తెలుగుదేశం పార్టీ నేతలు పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ పర్చూరు నియోజకవర్గ ఆరు మండలాల అధ్యక్షులు షేక్ షంషుద్దీన్ , నల్లపునేని రంగయ్య చౌదరి, నాయుడు హనుమంత రావు, పొద వీరయ్య, తిరుమల శెట్టి శ్రీహరి, తాటి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు మక్కెన శేఖర్ బాబు, సురేష్, ఫ్యాక్టరీ శ్రీను, బ్రహ్మ చారి,కంచేటి శ్రీహరి, విన్నకోట సతీష్ లు, కారంచేడు నుంచి ఇంకొల్లు వరకు, బస్సు యాత్ర ఏర్పాట్ల ను పరిశీలించారు.

## జూలై రెండులోగా అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం...: దళిత సంఘాలు డిమాండ్




మార్కాపురం, జూన్ 18: మార్కాపురం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ నందు దళిత సంఘాల నాయకులు సంద్రపాటి కాలేబు బహుజన సైన్యం అధ్యక్షులు జనుమాల. నాగయ్య ఆధ్వర్యంలో ప్రెస్మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మార్కాపురం పట్టణంలో చాలా ప్రభుత్వాలు అధికారులు మారినప్పటికీ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు సామాజిక భవనం లేకపోవడం చాలా సిగ్గుచేటని విమర్శించారు. గత 20 సంవత్సరాల నుండి అంబేద్కర్ సామాజిక భవనానికి స్థలం కేటాయించాలని దళితులు అనేక ఉద్యమాలు రిలే దీక్షలు చేసినప్పటికీ హామీ లేకపోవడం చాలా దిక్కుమాలిన చర్య అని తెలిపారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో ఆమరణ నిరాహార దీక్షలు చేస్తుండగా స్థానిక ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి తూతూ మంత్రంగా హామీ ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఏప్రిల్ 12న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మార్కాపురం పట్టణానికి వచ్చిన సందర్భంగా వేలాది మంది దళితుల సాక్షిగా అంబేద్కర్ సామాజిక భవనానికి నిధులు కేటాయించినప్పటికీ స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి మాటను కూడా పెడచెవున పెట్టి ఇప్పటివరకు కూడా అంబేద్కర్ భవనానికి ఏ చర్యలు తీసుకోకపోవడం దళితుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థం అవుతుందని తెలిపారు. హిందూ ముస్లిం సోదరులకు మార్కాపురం నడిబొడ్డున కోట్ల రూపాయల విలువైన స్థలాలను టిటిడి కళ్యాణ మండపం,షాదికానాకు ఇచ్చారు. అలానే సామాజిక భవనానికి కూడా అందరికీ అందుబాటులో ఉండే విధంగా స్థలం కేటాయించాలని తెలిపారు. లేనిపక్షంలో జులై 3 నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదురు ఆమరణ నిరాహార దీక్షలు చేస్తామని అవసరమైతే తాడేపల్లి ప్యాలెస్ ను కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన సైన్యం నాయకులు రామాంజనేయులు, ,నానరయ్య,చినబాబు, చెన్నకేశవులు,ఏసేబు,బాబు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అపచారం వల్లే అగ్ని ప్రమాదాలా...?

తిరుపతి, జూన్ 18 :తిరుపతి నగరంలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. కోట్ల రూపాయల్లో ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. శుక్రవారం ఉదయం గోవిందరాజస్వామి ఆలయం సమీపంలోని లావణ్య ఫోటో ఫ్రేమ్ వర్క్స్ షాపులో మంటలు చెలరేగాయి. చూస్తుండగానే మంటలు ఉవ్వెత్తున వ్యాపించి.. ఇళ్ల దిశగా వచ్చాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దూరంగా పరుగెత్తారు. గోవిందరాజస్వామి ఆలయ రథానికి సమీపం వరకూ మంటలు వ్యాపించాయి. స్థానికులు కొంత మంది కలిసి రథాన్ని దూరంగా లాగడంతో ప్రమాదం తప్పింది. ఈలోగా అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పి వేశారు. 2 గంటలకు పైగా శ్రమించి మొత్తం 10 ఫైరింజన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.గోవిందరాజస్వామి ఆలయం పక్కన ఉన్న నాలుగు అంతస్తుల భవనంలో ఫోటో ఫ్రేమ్ వర్క్స్ దుకాణం నిర్వహిస్తున్నారు. ఈ షాపులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదంలో భవనం ముందు ఉన్న 5 బైక్‌లు దగ్ధమయ్యాయి. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ప్రమాదం జరగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.తిరుపతిలో అపచారం జరగడం వల్లే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక టీడీపీ నేతలు ఆరోపించారు. ఘాట్ రోడ్డులో ఇటీవల చోటు చేసుకున్న ప్రమాదాల గురించి పరోక్షంగా ప్రస్తావించారు. తిరుమలలో జరుగుతున్న అపచారాలు, అన్యమత ప్రచారం లాంటి అపశ్రుతుల వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని టీడీపీ నాయకురాలు సుగుణమ్మ ఆరోపించారు. గోవిందరాజస్వామి ఆలయ ప్రాంగణంలో రావిచెట్టు పడిపోతే.. ఆలయాన్ని సంప్రోక్షణ చేశారా అని ఆమె ప్రశ్నించారు. తిరుమల కొండపైకి అన్యమత ప్రచారానికి సంబంధించిన స్టిక్కర్ ఉన్న వాహనం ఎలా వెళ్లిందని ఆమె ప్రశ్నించారు.గంగమ్మ జాతరలోనూ అపచారం జరిగిందని, తిరుపతిలో అపచారాల వల్లే తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని సుగుణమ్మ అన్నారు. ఆగమ శాస్త్రం ప్రకారం బ్రాహ్మణులతో అన్నీ చెప్పించుకొని, తిరుపతి నగరం మొత్తం శాంతి ప్రవచనాలు పలికించాలని ఆమె కోరారు.ఈ అగ్నిప్రమాదాన్ని టీడీపీ నేతలు రాజకీయాలకు వాడుకోవడం సిగ్గుచేటని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. ప్రమాదం ఎలా జరిగిందనే అంశంపై సమగ్ర విచారణ చేయిస్తున్నామని ఆయన తెలిపారు. టీటీడీ ఈవో ధర్మారెడ్డి, అధికారులతో కలిసి ఆయన సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.ఈ ప్రమాదంలో గోవిందరాజస్వామి వారి రథానికి మంటలు? అంటుకున్నట్లు జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు. కొంత మంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వాటిని నమ్మొద్దని ఆయన హితవు పలికారు.

## చికెన్ ఆల్ టైమ్ రికార్డ్



విజయవాడ, జూన్ 18:తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధర ఆకాశాన్ని తాకాయి. ఏపీలో భగ్గుమంటున్న ఎండలకు తోడు.. పెరుగుతున్న చికెన్ ధరలతో జనాలకు చెమటలు పడుతున్నాయి. చికెన్ ధర నెల వ్యవధిలోనే రూ. 80 నుంచి రూ.100 వరకు పెరిగింది. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో చికెన్ ధర రూ. 320 నుంచి రూ.330 వరకు ఉంది. ఎండల ప్రభావంతో పాటూ రవాణా ఛార్జీలు, కోళ్ల దాణా ఖర్చులు పెరగడంతో ధరలు పెరగడంతో చికెన్ రేట్లు పెంచాల్సి వచ్చిందని వ్యాపారులు చెబుతున్నారు.వీకెండ్, అందులో ఆదివారం రోజున చికెన్ తిందామని మార్కెట్‌కు వెళ్లిన జనాలు ధరలు చూసి అవాక్కయ్యారు. కేజీ చికెన్ ధరకు కొంత కలిపితే అరకిలో మటన్ వస్తుందని మటన్ షాపులకు వెళ్లారు.. మరికొందరు చేపలవైపు మొగ్గు చూపారు. వీకెండ్‌లో భారీగా ఉండే చికెన్ అమ్మకాలు చాలా వరకు పడిపోయాయి. దీంతో చికెన్ వ్యాపారులు ఉసూరుమన్నారు.చికెన్ ధరలు భారీగా పెరగడానికి కారణాలు లేకపోలేదు. అసలే వేసవికాలం.. ఎండకు తోడు వేడిగాలులు వీస్తున్నాయి. దీంతో వేలాదిగా కోళ్లు చనిపోతున్నాయని చెబుతున్నారు రైతులు. అలాగే ఈ వాతావరణం దెబ్బకు కోళ్లు ఆహారం సరిగా తీసుకోకపోవడంతో ఎదుగుదల కూడా లేదంటున్నారు. ఈ ప్రభావంతో మాంసం ఉత్పత్తి తగ్గిపోయిందని చెబుతున్నారు. ఉష్ణోగ్రతలు కూడా 45 డిగ్రీల వరకు చేరాయి.. మనుషులే ఈ ఎండకు అల్లాడిపోతున్నారు. కోళ్లు కూడా ఎండలకు అల్లాడిపోతున్నాయి. కోళ్లను కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.. కానీ ఫలితం లేదంటున్నారు వ్యాపారులు.వేసవికాలంలో కోళ్ల మరణాలు సాధారణమే.. కానీ ఈసారి మాత్రం ఎక్కువ సంఖ్యలో కోళ్లు చనిపోతున్నాయని పౌల్ట్రీ రైతులు చెబుతున్నారు. కోళ్లను ఎండ వేడిమి నుంచి కాపాడేందుకు నీళ్లు చల్లుతూ.. ఆ చుట్టుపక్కల వాతావరణం చల్లబరిచే ప్రయత్నం చేస్తున్నా పెద్దగా ఫలితం లేదంటున్నారు. అలాగే ఈ ఎండల దెబ్బకు కోళ్లు సరిగా ఆహారం తీసుకోవడం లేదు.. దీంతో కోడి బరువు కూడా తగ్గుతోందంటున్నారు. దీంతో మాంసం ఉత్పత్తిపై ప్రభావం పడుతోంది అంటున్నారు.చికెన్ మాత్రమే కాదు గుడ్లపై కూడా ప్రభావం కనిపిస్తోంది. ఈ ఏడాది ఎండల కారణంగా గుడ్ల ఉత్పత్తి తగ్గింది. ప్రస్తుతం మార్కెట్‌లో గుడ్డు ధర రూ. 4.40 నుంచి చిల్లర ధర రూ. 4.85 పలుకుతోంది. అయితే గిట్టుబాటు ధర గుడ్డు ధర రూ. 5.25 ఉండాలంటున్నారు రైతులు. ఎండలతో పాటూ దాణా ధరల పెరిగాయని.. తగ్గిన ఎగుమతులతో నష్టాల్లో ఉన్నామంటున్నారు. మరో నాలుగైదు రోజులు ఎండలు కొనసాగుతాయన్న వాతావరణశాఖ హెచ్చరికలతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఫస్ట్ డే... ఫస్ట్ షో...

### వినూత్న ప్రయత్నంలో ఏపీ ఫైబర్

విజయవాడ, జూన్ 18 :ఏపీ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ ప్రజలకు మరో వెసులుబాటు కల్పిస్తోంది. పాత కొత్త సినిమాలు చూసేందుకు ఓ యాప్‌ను తీసుకొస్తోంది. ఇప్పటికే లేటెస్ట్ సినిమాలు రిలీజ్ రోజునే ఇంట్లో కూర్చొని చూసుకునేలా చేశారు. ఇప్పుడు దానికి మరింత అడ్వాన్స్‌డ్‌గా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పుడున్న ఓటీటీ ప్లాట్‌ఫామ్ మాదిరిగానే కొత్త యాప్‌కు శ్రీకారం చుట్టబోతున్నట్టు ఏపీ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ (ఏపీఎస్‌ఎఫ్‌ఎల్) ఛైర్మన్ గౌతం రెడ్డి చెప్పారు. ఈ యాప్ ద్వారా పాత, కొత్త సినిమాలు చూడవచ్చని పేర్కొన్నారు. ఈ మధ్య విశాఖలో నిరీక్షణ అనే సినిమా థియేటర్‌లో రిలీజ్ అయిన రోజే ఇంట్లో కూర్చొని చూసే అవకాశం కల్పించారు. కొత్త సినిమాను ఫస్ట్ డే ఫస్ట్ షో చూసేయొచ్చు. దీనికి మంచి స్పందన వచ్చిందని తెలిపారు.ఫస్ట్‌డే ఫస్ట్ షోకు మంచి స్పందన వస్తున్నందున ఇప్పుడు రెండో సినిమా కూడా ఇలా విడుదల రోజే ఫైబర్‌నెట్‌లో వేయబోతున్నారు. ఇవాళ లవ్ యూ టూ అనే సినిమాను అందిస్తున్నారు. కేవలం 39 రూపాయలకే కొత్త సినిమాను ఇంటిల్లపాది చూడవచ్చు. ఒకసారి బుక్ చేసుకుంటే 24 గంటల్లో ఎప్పుడైనా ఆ సినిమాను చూడవచ్చు. చిన్ని చిత్రాలను ప్రోత్సహించేందుకే ఇలాంటి నిర్ణయం తీసుకున్నామని గౌతంరెడ్డి అన్నారు. అదే టైంలో థియేటర్‌కు వెళ్లి సినిమాలు చూడలేని ప్రేక్షకులకు తక్కువ ధరకే కొత్త సినిమాలు చూశామన్న ఆనందాన్నికూడా అందిస్తున్నామన్నారు. ఇప్పుడు తాము తీసుకున్న నిర్ణయం థియేటర్లకు, ఓటీటీ వాళ్లకు అసలు పోటీయే కాదన్నారు. ఇది కేవలం సర్వీస్ మాత్రమేనని అన్నారు. భవిష్యత్‌లో థియేటర్‌లో వేసే ప్రతి సినిమా కూడా ఫైబర్ నెట్ వినియోగదారులు వీక్షించేలా ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు.

## దాహం తీర్చండి మహాప్రభో..

కర్నూలు, జూన్ 18 :నల్లమల అటవీ ప్రాంతంలో జీవనం సాగించే చెంచులకు తాగునీటి ఇక్కట్లు తప్పడం లేదు. పలు చోట్ల తాగు నీటి వనరులున్నా వాటిని చెంచుల దరికి చేర్చేందుకు అధికారులు శ్రద్ధ చూపడం లేదు. వీరి సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) మొద్దు నిద్ర వీడడం లేదు. దీంతో తమ సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియక చెంచులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కాదు. అధికారులు స్పందించి చెంచులు ఎదుర్కొంటున్న తాగునీటి ఇక్కట్లను తీర్చాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.నంద్యాల జిల్లాలోని నల్లమల అటవీ ప్రాంత పరిధిలో శ్రీశైలం, ఆత్మకూరు, పాములపాడు, కొత్తపల్లి, నందికొట్కూరు, గిడ్యాల, బండి ఆత్మకూరు, చాగలమర్రి, ఆళ్లగడ్డ, రుద్రవరం, వెలుగోడు, జూపాడుబంగ్లా, మహానంది మండలాల పరిధిలో 42 చెంచు గూడేలు ఉన్నాయి. అందులో 8,160 మంది గిరిజనులు, 1682 జాబ్ కార్డులుండగా 3,272 మందిఉపాధి కూలీలు పని చేస్తున్నారు. వీరంతా అటవీ ఉత్పత్తులపై ఆధారపడి కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ఏప్రిల్, మే నెలల్లో చాలా చెంచు గూడేల్లో చెంచులు తాగునీటికి ఇబ్బందులు పడ్డారు. గూడేల్లో చేతి పంపులు మరమ్మతులకు గురి కావడం, కొత్తపల్లి మండలంలోని అటవీ ప్రాంత పరిధిలో ఉండే బలపాలతిప్ప, జానాల గూడేలతోపాటు పెచ్చెర్వు, ఎదురుపాడు, ఎర్రగుంట్ల వంటి గూడేల్లో సోలార్ ద్వారా ట్యాంకులు ఏర్పాటు చేసినా ఫలితం లేకుండా పోయింది.ఫలితంగా చెంచులు గ్రామాలు, గూడేల శివారు ప్రాంతాల్లోని వ్యవసాయ బావులు, కుంటలను ఆశ్రయించాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది. కొత్తపల్లి మండలంలోని ఎదురుపాడు, ఎర్రగుంట్ల చెంచు గూడేల్లో మంచి నీటి కొరత తీవ్రంగా వేధిస్తోంది.

# సేవా కార్యక్రమాలపై షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్

గుంటూరు, జూన్ 18 : టీడీపీ నేత నారా లోకేష్ ప్రస్తుతం రాజకీయాల్లో యాక్టీవ్ గా ఉంటున్నారు. ఓ వైపు పాదయాత్రలో పాల్గొంటూనే మరోవైపు మంగళగిరి నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు కూడా విస్తృతంగా చేస్తున్నారు. ఆయన పాదయాత్రలో ఉన్నా కూడా తెలుగుదేశం సైనికులు, తెలుగు యువత ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది మంగళగిరి తెలుగుదేశం పార్టీ. ఇటీవలే ఆయన పాదయాత్రను పూర్తి చేసుకున్నారు. అయితే మంగళగిరిలో జరుగుతున్న సేవా కార్యక్రమాలను ప్రపంచానికి పరిచయం చేసే విధంగా మంగళగిరి తెలుగుదేశం పార్టీ ఓ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. మంగళగిరిలో జరుగుతోన్న సేవా కార్యక్రమాలపై షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్ ను నిర్వహించనుంది. ఆ కాంటెస్ట్ కు సంబంధిచిన వివరాలను ఓ ప్రకటనలో తెలిపింది పార్టీ. టీడీపీ నేత నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గంలో విస్తృతంగా జరుగుతున్న సేవా కార్యక్రమాలపై ఓ షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్ ను నిర్వహించనుంది పార్టీ. ఈ షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్ కు సంబంధించిన వివరాలను ఇటీవలే ప్రకటించింది పార్టీ. ఈ షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్ లో పాల్గొనాలనుకునే వారు వారి ఎంట్రీలను జూన్ 13 నుంచి 30 వ తేదీలోపు మంగళగిరిలో ఉన్న టీడీపీ కార్యాలయంలో ఉచితంగా నమోదు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు తీయబోయే షార్ట్ ఫిల్మ్ ను కంప్లీట్ చేసుకొని ఆ లింక్ లను ఆగష్టు 13 వ తేదీలోపు టీడీపీ కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. ఈ షార్ట్ ఫిల్మ్ నిడివి 5 నిమిషాల కన్నా ఎక్కువ ఉండకూడదని తెలిపారు. షార్ట్ ఫిల్మ్ థీమ్ కి కావాల్సిన అన్ని వివరాలు రిజిస్ట్రేషన్ సమయంలో టీడీపీ కార్యాలయంలో అందిస్తారని వెల్లడించారు.ఈ షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్ లో గెలిచిన వారికి మొదటి బహుమతిగా లక్ష రూపాయలు, రెండో బహుమతిగా రూ.50 వేలు, మూడో బహుమతిగా రూ.30 వేలు ఇవ్వనున్నారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి తగిన అవకాశాలు కల్పిస్తారని చెప్పారు. అంతే కాకుండా సోషల్ మీడియా వేదికలపై ఎక్కువ వ్యూస్ వచ్చిన మొదటి మూడు షార్ట్ ఫిల్మ్ లకు రూ.50, రూ.30 వేలు, రూ.20 వేలు అందజేస్తామని పేర్కొన్నారు. ఇవి కాకుండా ఓ మూడు షార్ట్ ఫిల్మ్ లను ఎంపిక చేసి కన్సోలేషన్ బహుమతి కింద రూ.10 వేలు అందజేస్తామని తెలిపారు. గత ఎన్నికలతో పోలిస్తే నారా లోకేష్ రాయకీయంగా చాలా యాక్టీవ్ అయినట్టే కనిపిస్తున్నారు. 2014 ఎన్నికల తర్వాత ఆయన మంత్రిగా పని చేసిన అనుభవం ఉన్నా నేరుగా ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి రాలేదు. 2019లో ఎమ్మెల్యే అభ్యర్థిగా మంగళగిరిలో పోటీ చేసిన ఆయన ఓటమిపాలయ్యారు. ఎన్నికల్లో ఓడిపోయినా మంగళగిరిను మాత్రం వదల్లేదు. ఓ వైపు రాష్ట్ర వ్యాప్త పర్యటనలు చేస్తూనే మరోవైపు మంగళగిరిలో సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. అందులో భాగంగానే నియోజకవర్గంలో ఉన్న చిన్న చిన్న సమస్యలు, రోడ్ల మరమ్మతులు, తాగునీటి సమస్యలు, అన్నా క్యాంటీన్లు, ఆరోగ్య సంజీవని రథాలు, స్త్రీ శక్తి కార్యక్రమం, చేనేతలకు సాయం, తోపుడు బండ్లు, ట్రై సైకిల్స్ ఇలా ఎన్నో రకాల సేవా కార్యక్రమాలను పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్నారు. ఏదేమైనా ఈసారి మంగళగిరిలో గెలుపే లక్ష్యంగా నారా లోకేష్ ముందుకు దూసుకెళు _న్నారు.

# ఆచితూచి అడుగులు...

విజయవాడ, జూన్ 18 :2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత చంద్రబాబు బీజేపీ విషయంలో సైలెంట్ అయ్యారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో తాను బీజేపీపై తీవ్రంగా పోరాడినా ప్రజల మద్దతు లభించలేదు. ఇక అప్పటి నుంచి బీజేపీతో పొత్తు కోసం చంద్రబాబు నాయుడు ఎడతెగని ప్రయత్నాలు చేస్తున్న సంగతి మనందరికీ తెలిసిందే. బీజేపీ నాయకులు టీడీపీని దూరంగా ఉంచినప్పటికీ, చంద్రబాబు పట్టుదలతో వారిని వెంబడించారు. చివరగా వచ్చే ఏపీ ఎన్నికల్లో టీడీపీతో బీజేపీ చేతులు కలిపే సూచనలు కనిపిస్తున్నాయి. పొత్తులో భాగంగా బీజేపీ కనీసం 13 ఎంపీ సీట్లను అభ్యర్థిస్తోందని, 10 సీట్లు కైవసం చేసుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. ఒక వేళ చంద్రబాబు ఈ ఒప్పందానికి అంగీకరిస్తే, ప్రస్తుతం టీడీపీకి మద్దతు ఇస్తున్న మైనారిటీ మరియు ఎస్సీ-ఎస్టీ వర్గాల ఓటర్ల నుండి




మద్దతు కోల్పోయే అవకాశం ఉంది. ఒక సర్వే ప్రకారం.. ఈ మైనారిటీ, ఎస్సీ-ఎస్టీ ఓటర్లలో సుమారు 30% మంది టీడీపీకి మద్దతు ఇస్తున్నారు. వారు వైసీపీకి విధేయత చూపడం చాలా పెద్ద దెబ్బ అనే చెప్పాలి. జనసేనతో పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో పోటీ చేస్తే వైసీపీకి సవాల్‌గా మారుతుందని టీడీపీ సొంత సర్వేలు చెబుతున్నాయి. అయితే, బీజేపీ కూటమిలో చేరితే టీడీపీ కనీసం 3-4% ఓట్లు కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ క్లిష్ట సమయంలో చంద్రబాబు నాయుడు బీజేపీతో పొత్తు పెట్టుకోవడం వల్ల కలిగే నష్టాలు, వాటిని తిరస్కరించడం వల్ల కలిగే ప్రమాదాల మధ్య నలిగిపోతున్నారు కొత్త మాట చంద్రబాబు ప్రస్తుతం అనిశ్చిత స్థితిలో ఉన్నారు. తన రాజకీయ భవిష్యత్తుపై గణనీయమైన ప్రభావాలను కలిగించే కఠినమైన నిర్ణయాన్ని ఎదుర్కొంటున్నారు. మరోవైపు టీడీపీ పరిస్థితి కూడా చాలా దయనీయంగా ఉంది. ప్రజల్లో ఆదరణ తగ్గిపోయింది. పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తికి తన సొంత నియోజకవర్గం కుప్పంలో ఎక్కడ ఓడిపోతానేమోన్న భయం పట్టుకుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అందుకే చంద్రబాబు.. వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం పక్కా స్కెచ్‌లు గీస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. అధికారంతో పాటు తన పార్టీకి పూర్వ వైభవం తెప్పించుకునేందుకు చంద్రబాబు చాలా కష్టపడుతున్నారు. మరో వైపు తూర్పు గోదావరి జిల్లాలో కొనసాగుతున్న వారాహి విజయ యాత్ర సంచలనాలకు కేంద్రంగా మారుతోంది. గతంలో పవన్ బహిరంగ సమావేశాల్లో, ర్యాలీల్లో పాల్గొన్నప్పుడు అధికారం వైకాపాను విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకునేవారు. ముఖ్యంగా జగన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించేవారు. పొత్తులతోనే తాను ముందుకు వెళ్తానని అనేవారు. కానీ మొన్నటి నుంచి ప్రారంభమైన వారాహి యాత్రలో తన మ్యానిఫెస్టోను కూడా ప్రకటించారు. కత్తిపూడిలో జరిగిన వారాహి యాత్ర అనంతరం పవన్ కాకినాడ దగ్గర ఉన్న చేబ్రోలులో రైతులు, చేనేత కళాకారులు, పట్టు రైతులతో ఆయన మాట్లాడారు. జనసేనకు ఒక్కఛాన్స్ ఇవ్వాలని, రాష్ట్రాన్ని బంగారు ఆంధ్రప్రదేశ్‌గా మారుస్తానని చెప్పారు. దానికి కొనసాగింపుగా 2024, 2029 లో తనను ముఖ్యమంత్రిని చేయాలని రాష్ట్ర భవిష్యత్తును మార్చేస్తానని చెబుతున్నారు. ఒకవేళ తన పాలన నచ్చకుంటే రెండేళ్లలో తానే స్వచ్ఛందంగా పదవి నుంచి తప్పుకుంటానని చెబుతున్నారు. పదేళ్లు పరిపాలించడానికి ఛాన్స్ అడిగి రెండేళ్లలో తప్పుకుంటానని పవన్ చెప్పడంపై రాజకీయ పరిశీలకులు విభిన్నంగా స్పందిస్తున్నారు. పేరుకు జగన్‌లా ఒక్క ఛాన్స్ అని అంటున్నా, తనకు రెండు ఛాన్సులు కావాలని పరోక్షంగా పవన్ అడుగుతుండటం విశేషం

## బతికుండగానే కుమార్తెకు కర్మకాండలు

కర్నూలు, జూన్ 18 :కడుపులో బిడ్డ ఉన్నప్పటి నుంచే వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటారు. వారి భవిష్యత్తు గురించి ఎన్నెన్నో కలలు కంటారు. బాగా చదివించి ఉన్నత స్థానంలో ఉంచాలనుకుంటారు. అందరిలాగే ఆ తల్లిదండ్రులు కూడా కలలు కన్నారు. కూతురును బాగా చదివించి.. తమ స్థాయికి తగ్గ వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేయాలనుకున్నారు. కానీ కూతురు ఓ అబ్బాయిని ప్రేమించింది. అదే విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. వారికది నచ్చలేదు. వద్దని వారించారు. అయినా వినని కూతురు.. అతడితో వెళ్లిపోయి ప్రేమ పెళ్లి చేసుకుంది. దీంతో తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. తమను కాదని ఇంట్లోంచి వెళ్లిపోయిన కూతురు.. చనిపోవడంతో సమానం అని భావించారు. ఈక్రమంలోనే ఆమె ఫొటోకు దండ వేసి కర్మకాండలు జరిపించారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలంలోని హనుమాపురంలో నివాసం ఉంటుంన్న గొల్ల పెద్ద నాగన్న, ఉరుకుందమ్మ దంపతులకు ముగ్గరు కుమార్తెలు. అయితే వీరి పెద్ద కుమార్తె ఇందు.. అదే మండలం వెంకటగిరికి చెందిన ఉరుకుంద అనే యువకుడిని ప్రేమిచింది. అదే విషయాన్ని ఇంట్లో కుటుంబ సభ్యులకు తెలిపింది. అయితే వారు కూతురు ప్రేమను అంగీకరించలేరు. ఎట్టి పరిస్థితుల్లోనూ అతడిని పెళ్లి చేసుకోనివ్వమంటూ పట్టు పట్టారు. దీంతో భయపడిపోయిన యువతి.. తల్లిదండ్రులకు చెప్పకుండా ఇంట్లోంచి వెళ్లిపోయింది. ఆమె ప్రేమించిన యువకుడిని పెళ్లాడింది. అయితే విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఓ వైపు కన్నీరుమున్నీరుగా విలపిస్తూనే.. మరోవైపు ఆగ్రహంతో ఊగిపోయారు. వెంటనే పెద్దకడబూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ప్రేమికుల ఇద్దరినీ పిలిపించి, వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అయినా ఇందు తల్లిదండ్రుల మాట వినలేదు. ఇద్దరూ మేజర్లు కావడంతో అధికారులు వారిద్దరినీ స్టేషన్ నుంచి పంపించి వేశారు. కూతురు ఇందు తమకు ఇష్టం లేని పెళ్లి చేసుకొని ఇంట్లోంచి వెళ్లిపోవడం జీర్ణించుకోలేని తల్లిదండ్రులు.. తమ కూతురు ఇందు 07-06-2023న చనిపోయందని ఓ చిత్రపటాన్ని తయారు చేయించారు. అనంతరం ఆ చిత్రపటానికి పూల మాలలు వేసి ఇ?టమైన ఆహార పదార్థాలు చిత్ర పటం ముందు ఉంచారు. కొబ్బరికాయ కొట్టి, కర్మకాండ జరిపించారు. పుట్టినప్పటి నుంచి అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురు తమకు అన్యాయం చేసి వెళ్లిపోయిందంటూ కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ తతంగాన్ని అంతా ఎవరో వీడియో తీసి నెట్టింట పెట్టారు. ఇది కాస్తా వైరల్ గా మారింది. ఎక్కడ చూసిన ఈ వీడియో, ఫొటోలే కనిపిస్తున్నాయి. మహబూబ్ నగర్ జిల్లాలోని చింతకుంట మండలం మద్దూరు గ్రామానికి చెందిన భార్గవి అనే యువతి అదే గ్రామానికి చెందిని వెంకటేష్ అనే యువకుడిని ప్రేమించింది. వీరు ఇద్దరూ సమీప బంధువులే. వీరి మధ్య క్రమంగా ప్రేమ చిగురించింది. పెళ్లి చేసుకోవాలని అనుకొని ఇద్దరూ వారి వారి ఇళ్లలో పెద్దలను ఈ విషయం చెప్పారు. తాము ఇద్దరం ఒకర్నొకరు ప్రేమించుకున్నామని, పెళ్లి చేయాలని కోరారు. అందుకు పెద్దలు ససేమిరా అన్నారు. ఎంత నచ్చచెప్పినా ఇంట్లో వారు ఒప్పుకోకపోవడంతో చేసేది లేక ఎవరికి తెలియకుండా పెద్దలను ఎదిరించి పెళ్లి చేసుకున్నారు. జనవరి 13న స్థానికంగా ఓ గుడిలో ఎవరికీ తెలియకుండా పెళ్లి చేసుకున్నారు. వివాహ బంధంతో ఒక్కటయ్యారుఈ విషయం యువతి ఇంట్లో తెలిసి ఆగ్రహంతో ఊగిపోయాడు. ఇంట్లో వారిని కూడా కాదని ప్రేమించిన యువకుడిని పెళ్లి చేసుకుందని భార్గవి తండ్రి కోపంతో రగిలిపోయాడు. ఈ క్రమంలోనే ఎవరూ ఊహించని నిర్ణయం తీసుకున్నాడు. తన కూతురితో తనకు ఎలాంటి సంబంధం లేదని.. ఈ పెళ్లితో ఆమె చనిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశాడు. అంతటితో ఆగకుండా ఆయన తన కూతురు చనిపోయిందంటూ గుండు గీయించుకుని ఆమెకు కర్మకాండలు జరిపించాడు. కూతురి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి అర్పించాడు. కూతురి ప్రేమ వివాహాన్ని భరించలేని తండ్రి చేసిన పని స్థానికంగా చర్చనీయాంశం అయింది.

# వైసీపీ, బీజేపీ మధ్య గ్యాప్..

నెల్లూరు, జూన్ 18 :ఏపీలో రాజకీయ పరిస్థితులు మారుతున్నాయి. ఇన్నాళ్లు స్నేహంగా మెలిగిన పార్టీలు విమర్శలు దాడులు చేసుకుంటున్నాయి. చంద్రబాబు ఢిల్లీ పర్యటన తర్వాత వైసీపీ , బీజేపీ మధ్య గ్యాప్ వచ్చిందని విశ్లేషకులు అంటున్నారు. ఏపీలో రాజకీయ పరిస్థితులు శరవేగంగా మారుతున్నాయి. ఎన్నికలు దగ్గరకు వస్తున్న క్రమంలో కొత్త పొత్తులు వస్తాయని ప్రచారం జరుగుతోంది. టీడీపీ అధినేత చంద్రబాబు ఢిల్లీ పర్యటన.. ఏపీ రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొచ్చింది. చంద్రబాబు బీజేపీ పెద్దలతో భేటీ అవ్వగానే వైసీపీ విమర్శల పదునుపెంచింది. సీఎం జగన్ కాస్త ఆచితూచి మాట్లాడినా... పార్టీ నేతలు మాత్రం బీజేపీపై మాటల దాడి చేస్తున్నారు. ఇటీవల ఏపీలో పర్యటించిన బీజేపీ పెద్దలు జేపీ నడ్డా, అమిత్ షా ఏపీ ప్రభుత్వంపై, సీఎం జగన్ పై అవినీతి ఆరోపణలు చేశారు. దేశంలో మోస్ట్ అవినీతి, స్కామ్‌ల ప్రభుత్వం వైసీపీదని ఘాటుగా విమర్శలు చేశారు. ఇలా బీజేపీ నేతలు విమర్శలు చేసి వెళ్లగానే వైసీపీ నేతలు మైకుల ముందు ప్రత్యక్షం అయ్యారు. బీజేపీ టీడీపీ ట్రాప్ లో పడిందని, టీడీపీ కోవర్టుల స్క్రిప్టులను బీజేపీ నేతల మాట్లాడరంటూ ఆరోపణలు చేశారు. 2019లో టీడీపీ దూరమయ్యాక బీజేపీకి వైసీపీ దగ్గరైంది. ప్రత్యక్షంగా పొత్తులో లేకపోయినా అవసరం వచ్చినప్పుడల్లా బీజేపీకి వైసీపీ మద్దతుగా నిలిచింది. దీంతో ఏపీ ఆర్థిక కష్టాలు తీర్చేందుకు కేంద్రం కూడా అడపాదడపా సాయం చేస్తుంది. బీజేపీ కేంద్ర నాయకత్వంతో వైసీపీ మంచి సంబంధాలు కలిగి ఉంది. ఇలాంటి క్రమంలో బీజేపీ మళ్లీ టీడీపీకి దగ్గరవుతుందా? వైసీపీతో గ్యాప్ వచ్చిందా? అని విషయాలు చర్చ మొదలైంది. అయితే ఇటీవల రాజకీయ పరిస్థితుల మారుతున్నాయి. కర్ణాటకలో ఓటమి పాలైన బీజేపీ... సౌత్ లో పట్టుసాధించేందుకు వ్యూహాలు మారుస్తుంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల లక్ష్యంగా ఏపీ, తెలంగాణలో పొత్తులపై దృష్టిపెట్టింది. ముఖ్యంగా తెలంగాణ విజయం సాధించాలని ప్లాన్ చేస్తున్న బీజేపీ పాత మిత్రులను మళ్లీ దగ్గర చేస్తుకుంటుంది. ఈ వ్యూహంలో భాగంగానే చంద్రబాబుకు ఢిల్లీ ఆహ్వానం వచ్చిందని ప్రచారం జరిగింది. అయితే ఏపీలో మాత్రం భిన్న పరిస్థితులు ఉన్నాయి. బీజేపీకి వైసీపీ ముందు నుంచి మద్దతుగా నిలుస్తోంది. ఇటీవల బీజేపీ, వైసీపీకి మధ్య కాస్త గ్యాప్ వచ్చినట్లు కనిపిస్తుంది. అందుకు బీజేపీ జాతీయ అధినాయకత్వం సీఎం జగన్ పై విమర్శలు చేయడమే నిదర్శంగా కనిపిస్తుంది. జేపీ నడ్డా, అమిత్ షా ఏపీ పర్యటనలో ఏపీలో శాంతిభద్రతలు లేవని, వైసీపీ ప్రభుత్వం అవినీతిలో కూరుకు పోయిందని బహిరంగ సభల్లో విమర్శించారు.బీజేపీ విమర్శలపై సీఎం జగన్ ఆచితూచి స్పందిస్తూ... బీజేపీ ఏపీకి మద్దతుగా ఉండకపోవచ్చన్నారు. పెద్దగా విమర్శలు చేయలేదు. కానీ మంత్రులు మాత్రం మాటలదాటి మొదలుపెట్టారు. కొట్టు సత్యనారాయణ, బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్ ఇలా... మంత్రులు బీజేపీపై ఫైర్ అవుతున్నారు. విశాఖలో రాజకీయ లబ్ధి పొందడానికి అమిత్‌షా అవినీతి ఆరోపణలు చేశారని, రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే చూసి ఓర్వలేక, కడుపు మంటలో అవినీతి ఆరోపణలు చేశారంటున్నారు. అమిత్‌షా చెప్పే వరకు ఏపీ బీజేపీ నేతలకు విశాఖలో అక్రమాలు తెలియలేదా అని ప్రశ్నించారు. అమిత్ షా విశాఖ సమావేశంలో టీడీపీ ఇచ్చిన స్క్రిప్ట్ చదివారని, అన్ని రాష్ట్రాలకు ఇచ్చినట్లు ఆంధ్రాకు కూడా నిధులు ఇచ్చారని చెప్పుకొచ్చారు.బీజేపీ మాకు అండగా ఉండకపోవచ్చన్న సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ చీఫ్ సోము వీర్రాజు ఫైర్ అయ్యారు.




బీజేపీ ఎప్పుడు వైసీపీతో కలిసి ఉందో సీఎం జగన్ చెప్పాలని ప్రశ్నించారు. ఏపీలో బీజేపీని పలుచన చేయాలనేది సీఎం జగన్ వ్యూహమన్నారు. జగన్‌కు పవన్ ఎందుకు సపోర్టు చేయాలో చెప్పాలన్నారు. పవన్ బీజేపీ మిత్ర పక్షం కాబట్టి తాను మాట్లాడుతున్నానన్నారు. పవన్ తనకు సపోర్టు చేయటం లేదని జగన్ అంటున్నారని, ఏపీలో రాజకీయ పార్టీలు అన్నీ జగన్‌కు సపోర్టు చేయాలా అని సోము వీర్రాజు ప్రశ్నించారు.ఏపీలో వైసీపీ, బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజా రాజకీయ పరిస్థితులు చూస్తుంటే బీజేపీ, వైసీపీ మధ్య గ్యాప్ వచ్చిందని విశ్లేషకులు అంటున్నారు. మరికొందరు కావాలనే గ్యాప్ ఇస్తు?న్నారని చెబుతున్నారు. ఎన్నికల టైం దగ్గర పడుతుండడంతో బీజేపీ , వైసీపీ రాజకీయ వ్యూహాల్లో భాగంగా విమర్శలు చేసుకుంటున్నారని అంటున్నారు.



## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా విరూపాక్ష..త్వరలో!





మెగా హీరో సాయి ధరమ్ తేజ్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ కార్తీక్ దండు దర్శకత్వం లో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ విరూపాక్ష. ఈ చిత్రం థియేటర్ల లో విడుదల అయ్యి ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను కూడా రాబట్టింది ఈ చిత్రం. ఇప్పుడు ఈ యాక్షన్ థ్రిల్లర్ బుల్లితెర ప్రేక్షకులను అలరించడానికి సిద్ధం అవుతోంది.త్వరలో స్టార్ మా లో ఈ చిత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రానికి అజనీష్ లోక్ నాథ్ సంగీతం అందించారు. బుల్లితెర పై ఈ సినిమా ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.

## "రంగబలి" నుండి కల కంటు ఉంటే సాంగ్ ప్రోమో రిలీజ్!




టాలీవుడ్ యంగ్ హీరో నాగ శౌర్య హీరోగా, డైరెక్టర్ పవన్ బసంసెట్టి దర్శకత్వం లో తెరకెక్కుతున్న చిత్రం రంగబలి. యుక్తి తరేజ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ పవన్ సీహెచ్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను జులై 7 వ తేదీన వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వస్తోంది. తాజాగా ఈ చిత్రం నుండి కల కంటు ఉంటే సాంగ్ కి సంబంధించిన ప్రోమో ను మేకర్స్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ ప్రోమో ఫ్రెష్ గా, ఆడియెన్స్ ను ఆకట్టుకుంటుంది. ఈ ప్రోమో కు సంబందించిన పూర్తి పాట జూన్ 19 వ తేదీన సాయంత్రం 4:05 గంటలకు విడుదల కానుంది. ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

## స్పై మూవీ రిలీజ్.. మొత్తానికి క్లారిటీ ఇచ్చిన నిఖిల్




హ్యాపీడేస్ సినిమాతో నిఖిల్ సిద్ధార్థ్ టాలీవుడ్ లోకి అడుగు పెట్టాడు. అప్పటి నుంచి పలు సినిమాలు చేస్తూ.. తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సాధించుకున్నాడు. కేవలం తెలుగుకే పరిమితమైన నిఖిల్.. గత ఏడాది కార్తికేయ 2 తో పాన్ ఇండియా స్టార్ అయిపోయాడు. ఈ క్రమంలోనే తన కెరీర్ ని చాలా పకడ్బందీగా ప్లాన్ చేసుకుంటున్నాడు. ప్రస్తుతం నిఖిల్ స్పై అనే చిత్రాన్ని చేస్తున్నాడు.ఇక ఈ చిత్ర నిర్మాతకు హీరోకు రిలీజ్ డేట్ పై వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. స్పై మూవీ థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది. కానీ హీరోగా నటించిన నిఖిల్ మాత్రం అస్సలు పట్టించుకోవట్లేదని అంతా అనుకుంటున్నారు. దానికి కారణం స్పై రిలీజ్ డేట్ ను చిత్ర నిర్మాత ఓ పోస్టర్ ద్వారా ప్రకటించారు.అయితే దీనిపై నిఖిల్ స్పందించలేదు అనుకుంటున్న తరుణంలో... తాజాగా నిఖిల్ తన ట్విట్టర్ హ్యాండిల్ నుంచి స్పై రిలీజ్ పోస్టర్ ను షేర్ చేశారు. అయితే వీరి మధ్య వివాదం సర్దుమణిగినట్లే అనుకుంటున్నారు. అంతకు ముందు ఈ సినిమా నుంచి ఓ లిరికల్ సాంగ్ రిలీజ్ అయినా షేర్ చేయని నిఖిల్... ఇప్పుడు సడెన్ గా జూన్ 29వ తేదీన రిలీజ్ కాబోతున్నట్లు తన ట్విట్టర్ నుంచి పోస్ట్ చేశాడు.అసలు విషయం ఏమింటంటే... కార్తికేయ 2 సినిమాతో పాన్ ఇండియా లెవెల్ లో గుర్తింపు తెచ్చుకున్న నిఖిల్... స్పై సినిమా రిలీజ్ జూన్ 29న చేస్తే ప్రమోషన్ కు సమయం సరిపోదని చెబుతున్నాడు. దీనితో సినిమాను వాయిదా వేయాలని నిర్మాతను కోరగా.. ఆయన చిత్ర బిజినెస్ పూర్తి అయిందని.. ఇప్పుడు వాయిదా వేస్తే నష్టాలు వస్తాయని చెబుతున్నాడు.ఇలా వివాదం జరుగుతున్న నేపథ్యంలో హీరోనే తగ్గినట్లుగా తెలుస్తోంది. ఎందుకంటే.. ఎట్టకేలకు నిఖిల్ తన ఖాతా నుంచి రిలీజ్ డేట్ పోస్టర్ ను షేర్ చేశారు. ఇక ఈ చిత్రానికి గ్యారీ బీహెచ్ దర్శకుడు. కె.రాజశేఖర్ రెడ్డి నిర్మాతగా వ్యవహారిస్తున్నాడు. స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ డెత్ మిస్టరీ ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. తెలుగు తమిళ మలయా ళ కన్నడ భాషల్లో ఈ నెల 29న చిత్రాన్ని విడుదల చేస్తున్నారు.

## ఆదిపురుష్పై అలనాటి లక్ష్మణుడు ఫైర్






ఆదిపురుష్.. ఈ చిత్రం విడుదలకు ముందు ఎంత హైప్ క్రియేట్ చేసుకుందో.. రిలీజ్ తర్వాత కూడా అదే రీతిలో హైలైట్ అవుతోంది. అయితే దీనికి కారణం సినిమా టాకో.. కలెక్షన్లో కాదు.. దీనిపై చెలరేగుతోన్న విమర్శలు అని చెప్పాలి. అంతలా ఈ మూవీపై ట్రోల్స్ వస్తున్నాయి. ముఖ్యంగా హిందూ సెంటిమెంట్ను దెబ్బ తీశారన్న కారణంతో చిత్ర యూనిట్ను ఏకిపారేస్తున్నారు.యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్ శ్రీరాముడిగా నటించిన 'ఆదిపురుష్' మూవీలో దేవుళ్లను చూపించిన తీరు వాళ్లతో పలికించిన సంభాషణలపై ప్రతి ఒక్కరూ మండిపడుతున్నారు. ఇందులో సామాన్య సినీ ప్రేక్షకుల నుంచి సీఎం స్థాయి వ్యక్తులు కూడా ఉన్నారు. అంతేకాదు ఇందులోని వివాదాస్పద సన్నివేశాలను తొలగించాలని కోరుతూ కొందరు కోర్టులను సైతం ఆశ్రయిస్తున్నారు.'ఆదిపురుష్'పై వస్తున్న విమర్శల నేపథ్యంతో తాజాగా 'రామాయణ్' సీరియల్లో లక్ష్మణుడి పాత్రను పోషించి దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రముఖ నటుడు సునీల్ లహ్రీ ఈ వివాదాలతపై స్పందించారు. ఆయన కూడా ఈ చిత్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాదు తన కోపాన్ని మొత్తం చూపిస్తూ సునీల్ లహ్రీ ఇన్స్టాగ్రామ్ ఖాతాలో సుదీర్ఘమైన పోస్టు పెట్టారు.సునీల్ లహ్రీ పెట్టిన పోస్టులో 'రామాయణంలోని కొన్ని ఘట్టాలను ఆధారంగా చేసుకునే 'ఆదిపురుష్' తెరకెక్కిస్తున్నామని చెప్పారు. మరి అలాంటి వాళు సినిమాలో ఇలాంటి సంభాషణలు ఎలా ఉపయోగించారు. ఇది చాలా సిగ్గు చేటు. శ్రీరాముడు చరిత్రను తెరకెక్కిస్తున్నామనే దృష్టి కొంచెమైనా దృష్టిలో పెట్టుకునే ఈ సినిమా రూపొందించారా' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. సీనియర్ నటుడు సునీల్ లహ్రీ చేసిన పోస్టుకు చాలా మంది మద్దతు తెలుపుతూ 'ఆదిపురుష్' యూనిట్పై ఫైర్ అవుతున్నారు. దీంతో ఇప్పుడీ పోస్టు హాట్ టాపిక్గా మారిపోయింది. ఇక ఈ చిత్రంలో ప్రభాస్ శ్రీరాముడిగా సైఫ్ అలీ ఖాన్ రావణుడిగా కృతి సనన్ సీతగా సన్నీ సింగ్ లక్ష్మణుడిగా దేవదత్తా నాగే హనుమంతుడిగా చేశారు. ఈ సినిమాను టీ సిరీస్ బ్యానర్పై ఓం రౌత్ తెరకెక్కించారు. ఇదిలా ఉండగా.. 'ఆదిపురుష్' మూవీకి టాక్తో సంబంధం లేకుండా కలెక్షన్లు వస్తున్నాయి.

## నట విశ్వరూపం చూపించిన వడివేలు




పొలిటికల్ థ్రిల్లర్ జోనర్లో డైరెక్టర్ మారి సెల్వరాజ్ తెరకెక్కిస్తున్న చిత్రం మామన్నన్. స్టార్ కమెడియన్ వడివేలు, ఉదయనిధి స్టాలిన్ లీడ్ రోల్స్లో నటిస్తున్నారు. నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ ఫీ మేల్ లీడ్ రోల్ లో నటిస్తోంది. జూన్ 29న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ లో బిజీగా ఉంది చిత్ర టీం. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ రిలీజ్ అయి ఆకట్టుకుంటుంది.ట్రైలర్ చూస్తుంటే... మామన్నన్ సినిమా పవర్ ఫుల్ పొలిటికల్ డ్రామా అని తెలుస్తోంది. రెండు గ్రూపుల నేతల మధ్య రాజకీయ వైరుధ్యాన్ని ట్రైలర్ లో చూపించారు. వడివేలు ఒక గ్రూపుకు నాయకత్వం వహిస్తుండగా, ఫహద్ మరో గ్రూపుకు నాయకత్వం వహిస్తున్నాడు. వడివేలు అణగారిన వర్గాల నాయకుడి పాత్రను పోషిస్తుండగా... ఫహద్ అగ్రవర్ణ నాయకుడి పాత్రను పోషించాడు. ఉదయనిధి వడివేలుకు ప్రాడిజీగా నటించారు.ఈ రెండు వర్గాల మధ్య రాజకీయ గందరగోళం సినిమాకు ప్రధానాంశం అని చెప్పవచ్చు. ట్రైలర్ లో బలమైన డైలాగ్లు, వర్గ వివక్షకు సంబంధించిన ముఖ్యమైన సీన్స్... దానికి తగ్గట్లు ఏఆర్ రెహమాన్ ఇచ్చిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్తో ఆకట్టుకుంటుంది. కామెడీ లెజెండ్ వడివేలు ఇంత సీరియస్ పాత్రలో కనిపించడం కొత్తగా ఉంది.ధనుష్ తో కర్ణన్ లాంటి సినిమా చేసి హిట్ కొట్టిన మారీ సెల్వరాజ్... వడివేలుని కొత్తగా చూపించడంలో సక్సస్ అయ్యాడు. ఫాహద్ కూడా సూపర్బ్ స్క్రీన్ ప్రెజెన్స్ తో ఇంప్రెస్ చేసాడు.మొత్తం మీద డైరక్టర్ మారి సెల్వరాజ్ మరో బలమైన సబ్జెక్టుతో.. వస్తున్నట్లు తెలుస్తోంది.మామన్నన్ చిత్రంలో మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని రెడ్ జియాంట్ మూవీస్పై ఎం షెంగ బాగ్ మూర్తి, ఆర్ అర్జున్ దురై నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమా హిట్ అని అంతా అనుకుంటున్నారు. ఈ సినిమానే ఉదయనిధికి లాస్ట్ సినిమాగా ఇప్పటికే ప్రకటించాడు. ఇక మామన్నన్ జూన్ 29న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

## పూర్తి స్థాయి రాజకీయాల్లోకి దళపతి విజయ్.?



కోలీవుడ్ సినిమా దగ్గర భారీ క్రేజ్ ఉన్నటువంటి స్టార్ హీరోస్ లో ఇళయ దళపతి విజయ్ కూడా ఒకరు. మరి ఇప్పుడు తాను భారీ చిత్రం "లియో" చేస్తున్న సంగతి తెలిసిందే. అలాగే ఈ సినిమా తర్వాత విజయ్ దర్శకుడు వెంకట్ ప్రభు తో అయితే ఇంకో సినిమా చేస్తున్నట్టుగా కూడా అనౌన్స్ చేసారు, మరి ఊహించని విధంగా అయితే ఇప్పుడు విజయ్ తన కెరీర్ లో లాస్ట్ సినిమాకి చేరుకున్నారని టాక్ వైరల్ గా మారింది.మరి విజయ్ హీరోగా వెంకట్ ప్రభు తో సినిమా లాస్ట్ ది కాగా ఈ సినిమా తర్వాత అయితే రాజకీయాల్లో ఎంట్రీ ఇచ్చేందుకు విజయ్ సిద్ధం అవుతున్నాడని తెలుస్తుంది. దీనితో విజయ్ రాజకీయ రంగ ప్రవేశం అయితే త్వరలోనే ఉంటుంది అని చెప్పాలి. మరి తన ఎంట్రీ తో అయితే తమిళ నాడులో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయి చూడాలి. లేటెస్ట్ గానే పాలిటిక్స్ పరంగా విజయ్ చేసిన పలు కామెంట్స్ కూడా ఇప్పుడు వైరల్ గా మారాయి.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com